# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ గురువారం, 21 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 106 పేజీలు 08 వెల : 6/-


# కాలుష్య కోరల్లో 'మూసీ'

- కాలుష్య కోరల్లో మూసీ జీవనది
- యదేచ్ఛగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులతో ఫార్మా, కెమికల్ పరిశ్రమల ఏర్పాటు
- నిత్యం విషం చిమ్ముతున్న కండ్లున్న కబోదులుగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు
- జీవవైవిధ్యానికి మ్రోగుతున్న ప్రమాద ఘటికలు
- రివర్ ఫ్రంట్ ప్రాజెట్లులన్నీ విఫలమయ్యాయని క్లైమేట్ ఫ్రంట్ జాతీయ వ్యవస్థాపకులు అమ్మోల్
- సహజ సిద్ధమైన మూసీనది పునరుజ్జీవం సాధ్యమేనా?



టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి (ఖాజాభాయి)

మూసీ నది కృష్ణా నదికి ఉప నదిగా పిలిచేవారు. హైదరాబాద్ నగరం మధ్య నుండి ప్రవహించే మూసి నదికి ము నదిగా ప్రజలు పిలిచేవారు. భాగ్యనగర్ వాసులకు త్రాగునీటి అవసరాలను తీర్చడానికి నాటి పాలకులు పోసి ఉపనదిపై హుస్సేన్ సాగర్ సరస్సును 1578లో నిర్మించారు. రంగారెడ్డి జిల్లా వికారాబాద్ సమీపంలోని అనంతగిరి కొండల్లో పుట్టిన పవిత్ర మూసి నది నల్లగొండ జిల్లా వాడపల్లి సమీప కుండ 134 కిలోమీటర్ల మేర ప్రవహిస్తూ కృష్ణా నదిలో కలుస్తుంది. 1980 దశకం నుండి హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలతో పాటు మెదక్ పటాన్‌చెరువు మియాపూర్ జీడిమెట్ల మల్కాజ్‌గిరి కాటేదాన్ చర్లపల్లి సిద్దిపేట జిల్లాల గుండా నల్గొండ జిల్లాలోని మూసీ పాహిబాక ప్రాంతాలలో కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సిపీసీబి) కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖతోపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు పోటీపడి ఫార్మా (ఔషధాల తయారీ) పరిశ్రమలతో పాటు ప్రాణాంతక విషం చిమ్మే రసాయన పరిశ్రమల స్థాపన కోసం యదేచ్ఛగా అనుమతులు మంజూరు చేశారు. అంతేగాక హైదరాబాద్ నగరంలోని కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్, నర్సింగ్ హొమ్స్‌ల వ్యర్థాల ను బయో మెడికల్ చేయకుండా మూసీలో కలపడం, అంతేగాక వేలాది కోళ్ల ఫారాల నుండి వెలుపడే వ్యక్తులను చారిత్రక మూసీలో కలపడంతో నేడు ఆ మూసి ప్రాణాంతక కాలుష్య భరిత మూసీగా మిగిలిపోయిందని చరిత్రకారులు ఆవేదన వ్యక్తపరిస్తున్నారు. దిన దినం అభివృద్ధి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జిల్లాలలో ఏర్పాటు చేసుకున్న వేలాది ఔషధాల తయారీ ఫార్మా కంపెనీలలో 10 ఫార్మా కంపెనీలో భారత దేశంలోనే ఖ్యాతి ాధించాయి తప్ప వాటి పరిశ్రమల నుండి వెలుపడే వ్యర్థాలను ట్రీట్మెంట్ చేయకుండా మూసి నదిలో ప్రవహింప చేయడం, అదేవిధంగా వేలాది కెమికల్ కంపెనీస్ ద్వారా నిలబడే కలుషిత ప్రాణాంతక వేద్దాలను కూడా మూసిల వదలడం అనాదిగా జరుగుతుంది. అంతేగాక ఆ కెమికల్ వ్యర్థాలను రాత్రిపూట వేలాది ట్యాంకర్ల ద్వారా మూసిలో పార బోయడం యదేచ్ఛగా జరుగుతుంది. అంతేగాక తెలంగాణలో పౌల్ట్రీ పరిశ్రమ దేశంలోని రికార్డ్ స్థాయిగా నెలకొల్పబడ్డాయి. వాటి వ్యక్తాలను కుట్టి చప్పుడు కాకుండా మూసి లో కలపడం వారి పాటిగా మారింది. ఈ పరిశ్రమల నుండి వెలుపడే మానవ జాతికి, పశుసంపదకు హాని చేసే వ్యర్థాల నియంత్రణకు యదేచ్ఛగా, ఇస్తాను సారంగా పోటీపడి అనుమతులు మంజూరు చేసిన సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ ఇండియా, పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల మంచిత్ర శాఖ, నీటి కాలుష్య నివారణ నియంత్రణ అధికారులతో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తమ విధులను మరిచి బాధ్యతారాహిత్యంగా ప్రేక్షక పాత్ర వహించడంతో నాటి పవిత్ర తాగునీటి జలాలతో కూడుకున్న మూసి ప్రస్తుతం ప్రాణాంతక కాలుష్యంతో ప్రమాద భరితంగా మూసి పారివాహక ప్రాంతమంతా కొట్టుమిట్టాడుతుంది. నేషనల్ క్యాపిటల్ రీజియన్ మరియు అడ్జాయినింగ్ ఏరియా యాక్ట్ 2021 అనుసరించి ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ చేయాల్సినప్పటికీ వారు ఉదాసీన వైఖరి అవలంబించడంతో మూసి పారివాహక ప్రాంతమంతా భూగర్భ జలాలు కలుషితమై మానవాళికి పశు సంపదకు ప్రాణాంతకంగా మారింది. అంతేగాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతించిన వేలాది పరిశ్రమలు వెదజల్లే పర్టిక్యు లేటర్ పదార్థాలు (ఓ పి ఎం 2 మరియు ఓపిఎం 10) ఓజోన్ (03) కార్బన్ మ్మోక్సైడ్ (సి ఓ) నైట్రోజన్ దయాక్సైడ్ (ఎన్ ఓ 2) సల్ఫర్ దయాక్సైడ్ (ఎస్ ఓ 2) లీక్ (పి బి) మరియు అమ్మోనియా (ఎన్ హెచ్ 3) సంబంధిత అధికారులు కాలుష్య రకాల ప్రమాణాలను సెంట్రల్ కాలుష్య నియంత్రణ మండలి న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.

మిగతా 9లో..

# రేవంత్‌కు మాటలెక్కువ.. పని తక్కువ



మాజీ మంత్రి హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్ప వృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవ దర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటా అడ్డదారులో ముఖ్య మంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువ. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# కుట్రలు చేస్తే ఊచలు లెక్కబెట్టిస్తాం

- కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజం
- 'కాళేశ్వరం' నీళ్లు రాకుండానే 1.53 కోట్ల టన్నుల ధాన్యం పండించారు
- రాష్ట్రాన్ని అన్నింటా అభివృద్ధి చేస్తాం
- వేములవాడలో ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"రాష్ట్రంలో భూసేకరణ చేయడం నేరమా? పరిశ్రమల స్థాపన కోసం భూసేకరణ చేయొద్దా? నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వొద్దా? పరిశ్రమలు ఏర్పాటు చేయకపోతే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? భూసేకరణ చేయకుండా మీరు ప్రాజెక్టుల నిర్మాణం ఎలా చేపట్టారు?" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏటా లక్షా 10 వేల మంది విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సు చదివి బయటకు వస్తున్నారని, వారికి ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దా? అని అన్నారు. బుధవారం పలువురు మంత్రులతో కలిసి వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని సీఎం రేవంత్ దర్శించుకున్నారు. సుమారు 1000 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభలో మాట్లాడారు. "పదేళ్ల మీ హయాంలో భూసేకరణ చేయలేదా? మల్లన్నసాగర్ కోసం 10 గ్రామాల ప్రజలను నిండా ముంచలేదా? ఎయిర్ పోర్టు పక్కన ఫార్మాసిటీ కోసం 14 వేల ఎకరాలు సేకరించలేదా? ఇవాళ కొడంగల్‌లో భూమి సేకరిస్తే కడుపుమంట, వివక్ష ఎందుకు? నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భావించి... భూసేకరణ చేయడానికి వెళ్లిన కలెక్టర్‌పై, ఇతర అధికారులపై బీఆర్ఎస్ నేతలు దాడులు చేశారు. ఇలాంటి వారిపై కేసులు పెడితే.. ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నారు ఇది సమంజసమేనా? అని రేవంత్ ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిని, అందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తే ఊచలు లెక్కించడం ఖాయమని హెచ్చరించారు. భూసేకరణ జరగాల్సిందే.. పరిశ్రమలు స్థాపించాలంటే, అభివృద్ధి జరగాలంటే భూసేకరణ జరగాల్సిందేనని, ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే భూములు కోల్పోయిన వారి బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు. భూములు కోల్పోయే వారికి భూమి రేటును మూడు రెట్లు పెంచి పరిహారంగా ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని, రైజింగ్ తెలంగాణగా నిలుపుతామని ప్రకటించారు. ఈ దేశానికి దశ దిశను నేర్పిన పీవీ నర్సింహారావు, చొక్కారావు, ఎంఎసఆర్‌ను అందించిన గడ్డ కరీంనగర్ అని రేవంత్ కొడియాడారు. పెప్పర్ స్ప్రేలకు భయపడకుండా తెలంగాణ నాడు ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతానికి చెందిన వారు కావడం గర్వకారణమన్నారు. పొన్నంను ఎంపీని చేస్తే తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చారన్నారు. కానీ, బండి సంజయ్‌ను రెండుసార్లు గెలిపిస్తే ఆయన చేసిందేమి లేదని, మంత్రి మాత్రం అయ్యారని విమర్శించారు. ఈ ప్రాంతం నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లేవారి కోసం గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేశామని,

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
21-11-2024


## సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతి..



### సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజక వర్గంలోని బాలనగర్‌కి చెందిన మేడ చందర్ లబ్ధిదారుడికి 60,000 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయం లో బుధవారం నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారురాలికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కిట్టు, శివ చౌదరి, అరుణ్ ,అస్లాం, సుంకన్న, ఆది రెడ్డి, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు..

## ముత్తయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ గ్రామంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పడి శాల ముత్తయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు,గ్రామ అధ్యక్షులు ఖంభం వీర భద్రం, రైల్వే కాలనీ గ్రామ అధ్యక్షులు కాంపెల్లి శేషగిరి రావు , మాజీ సర్పంచ్ ఆలస్యం బసవయ్య ,వంకాయల పాటి అప్పారావు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గంలో హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయండి

లింగాల కమల్ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మధిర నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు,లచ్చుగూడెం గ్రామాల్లో ఈ నెల 22న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు బిఆర్ ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమల్ రాజు గారు మాట్లాడుతూ 22న ఉదయం 11 గంటలకు ప్రొద్దుటూరు, లచ్చుగూడెం గ్రామాల్లో తన్నీరు హరీష్ రావు పర్యటిస్తారని,ఈ సందర్భంగా పలు రైతు కుటుంబాలను పరామర్శించి, ఇటీవల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య పై అక్రమ కేసు పెట్టి జైలుకు తరలించిన నేపథ్యంలో వారిని పరామర్శించి,కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు అని తెలిపారు. ఈ పర్యటనను బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్ )



నల్గొండ జిల్లా మునుగోడు మండలం చోల్లేడు గ్రామానికి చెందిన బుడిగపాక పాపయ్య పద్మ ముద్దుల కుమారుడు బుడిగపాక నితిన్ జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాము. ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వారు అక్క కావేరి, మీ అన్నయ్య మీడియా మిత్రుడు బోయ అనిల్ కుమార్, తాత నానమ్మ, బాబాయిలు ,పిన్నిలు తమ్ముళ్లు ,చెల్లెలు, ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి పాటుబడ్డ

### ఎండోమెంట్ కమిషనర్ టూరిజం డైరెక్టర్ హనుమంత్ కె.జండగే

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి






యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటిన నుండి బదిలీపై వెళ్లేంతవరకు జిల్లాలోని పలు శాఖల అధికారుల సహాయ సహకారాలతో పాటు రెవెన్యూ శాఖ ఉ ద్యోగస్తులందరు, రాజకీయ పార్టీల నాయకులు అందజేసిన సహాయ సహకారాలతో యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి తాను కృషి చేసానని బదిలీపై వెళ్లిన ఎండోమెంట్ కమిషనర్ టూరిజం శాఖ డైరెక్టర్ హనుమంతు కె జండగే అన్నారు. మంగళవారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయనను ఆత్మీయ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బదిలీపై వెళ్లిన హనుమంత్ కె జండగే ను పూలమాలతో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పూల బోఖ్యాను అందజేశారు. అంతేగాక రెవెన్యూ ఆధనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్లు బదిలి పై వెళ్లిన కలెక్టర్ కు శాలువాతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి రాజేష్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పనిచేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఉన్నత పదవులను ఆయన అలంకరించడం హర్షినియ మన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులందరూ బదిలీపై వెళ్లిన కలెక్టర్‌చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు బదిలీపై వెళ్లిన భువనగిరి ఆర్డీవో అమరేందర్ ను కూడా సన్మానించి మెమెంటోలు అందజేశారు.ఈ వీడ్కోలు సమావేశం కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అధినపు కలెక్టర్, సీఈవో శోభారాణి, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఉద్యోగస్తుల జేఏసీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, రామిరెడ్డి, పాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలలో సన్నధాన్యం నిలువలు పెరగడంతో రైతులు లబోదిబో

### అధికారులు సన్నధాన్యానికి పంగనామాలు

### సన్నధాన్యం 500 బోనస్ ఆశతో రైతుల ఇక్కట్లు

### తక్షణమే సన్నధాన్యం కాంటాలు వేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో పలు ఐకెపి కేంద్రాలు ప్రారంభించి 20 గడుస్తున్న సన్నధాన్యం కాంట్రాలు వేయడం లేదని మండలంలోని రైతుల ఆవేదన. సన్నధాన్యం కాంట్రాలు వేయని నియెడల తుంగతుర్తి మెయిన్ రోడ్డుపై రాస్తారోకోలు ధర్నాలు తప్పవని రైతులు హెచ్చరించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట గిట్టుబాటు ధర కోసం ఐకెపి కేంద్రాల్లో పోస్తే 500 బోనస్ ఇస్తామని రైతులకు ఆశ చూయించడంతో రైతులు సన్నధాన్యాన్ని ఐకేపీ కేంద్రాలలో పోసి ఆరబోసి పట్టి మ్యాచరు వచ్చినప్పటికీ రైతులు ఇంకా మేము ఎన్ని రోజులు ఐకెపి కేంద్రాల్లో మగ్గాలని మాకు వ్యవసాయం చేసుకోవడానికి మరల యాసంగి నారు పోసుకోవడానికి దున్నుకోవడానికి సమయం దగ్గర పడుతుంది కాబట్టి ఒకపక్క మబ్బులతో భయభ్రాంతులు చెందుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి సన్నధాన్యాలను మిల్లులకు పంపే విధంగా చర్యలు చేపట్టాలని మండలంలోని పలు గ్రామాల ఐకెపి కేంద్రాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన ప్రభుత్వం రైతుల రాజ్యమంటూ మా రైతన్నలను మరిచిపోయిన నాయకులు ప్రజాప్రతినిధులు,అధికారులు మా రైతుల మీదనే అందరూ కపట ప్రేమలు చూపిస్తూ పేపర్లలో ఫోజులిస్తూ కల్లబొల్లి మాటలు చెప్పడమే తప్ప చేతలు ఏమీ లేవని మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ రెండు మూడు రోజులలో మీరు సన్నధాన్యం కాంటాలు వేయకపోతే మేము రోడ్డు ఎక్కేది ఖాయమన్నారు. మేము ఆరు కాలము కష్టపడి పంట పండిస్తే గిట్టుబాటు ధర కోసం ఐకెపి కేంద్రంలో పోసినప్పటికీ మాకు ఇన్ని బాధలు పెట్టి రైతు ప్రభుత్వం అంటారా ఇక చాలు మేము వరి ధాన్యం పండించడమే తప్పు మరోసారి మా పంటలు మేమే పండించుకుంటాం.మేము తలుచుకుంటే మీకు ఆహారం కూడా దొరకదు అని హెచ్చరించారు....రైతును చులకనచేస్తే సహించేది లేదు..రైతే దేశానికి రాజు అని చెప్పడానికి తప్ప చేతులలో అధికారులకు ప్రభుత్వాలకు లేదన్నారు. తక్షణమే గవర్నమెంట్ అధికారులు స్పందించి సన్నధాన్యం కాంటాలు పెట్టాలని డిమాండ్ చేశారు.

## తులసి వనంలో గంజాయి మొక్క రేవంత్‌రెడ్డి

### సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై మండిపాటు

### కెసిఆర్ తెలంగాణకు ఒక మహా వృక్షం

### మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రం అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిఎస్ఐ చర్చి ప్రారంభానికి ముఖ్య అతిథులుగా వచ్చి ప్రారంభించారు. తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ తదానంతరం ప్రెస్ మీట్లో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత లాంటి కెసిఆర్ గారిని తెలంగాణ లేకుండా చేస్తావా నీకు అంత దమ్ముందా రేవంత్ లుచ్చా పనులు చేసి జైల్లో చిప్పకూడు తిన్నోడివి నువ్వు, ఓటుకు నోటు కేసులో పట్టుబడి జైలుకెళ్ళిన దొంగ రేవంత్ రెడ్డి.తులసి వనంలో గంజాయి మొక్క లాంటివాడు.కేసీఆర్ కంటే గొప్పగా చేస్తావని పొరపాటున నమ్మి గెలిపిస్తే ప్రజల రక్తాన్ని తాగుతున్న వ్యక్తి రేవంత్ రెడ్డి.ఏడాది కాలంలోనే రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు సావును, దినాలు కోరుకునే పరిస్థితి ఏర్పడింది.తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబట్టి పదవుని చూసి మేము గౌరవిస్తున్నాం.కానీ నువ్వు మాత్రం పిట్టలదొర లాగా తుపాకిని పట్టుకుని తెలంగాణ ఉద్యమకారులపై కాల్పులు చేసిన నువ్వు ఈరోజు కేసీఆర్ గురించి మాట్లాడుతున్నావు. అబద్ధాల మాటలతోరైతులను, అన్ని వర్గాలను మోసం చేస్తున్న వ్యక్తి రేవంత్ రెడ్డి.ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన ఏ సభలోనైనా కేసీఆర్ ను తిట్టకుండా సభ లేదు.కేసీఆర్ పేరు మొదలు కాకుండా రేవంత్ రెడ్డి జీవితమే మొదలు కావడం లేదు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని ప్రాయంగా పెట్టి సాధించి పదేళ్లు రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిన వ్యక్తి కేసీఆర్.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయని దుర్మార్గపు పాలన సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నాడు.నియోజకవర్గంలో గతంతో పోలిస్తే తగ్గిన వరి ధాన్యం. రేవంత్ రెడ్డిపై నమ్మకం లేక రైతులంతా దళారులకు, మిల్లర్లకు అమ్ముకుంటున్నారు.మిల్లర్లను బ్లాక్ మెయిల్ చేస్తూ గతంలో ఉన్న సీఎంఆర్ ధాన్యం, బ్యాంకు గ్యారెంటీల పేరుతో మిల్లర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్న రేవంత్ రెడ్డి.మూసీ ప్రక్షాళన దగ్గరికి సెక్యూరిటీ లేకుండా వెళ్లిన, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దగ్గరికి వెళ్లిన ప్రజలు తన్ని తరిమికొట్టే పరిస్థితి రేవంత్ రెడ్డి కి నెలకొన్నది.మూసీ ప్రక్షాళన ప్రారంభించింది కేసీఆర్.మూసీ ప్రక్షాళన కోసం రూ.16వేల కోట్లు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బడ్జెట్ కేటాయించడం జరిగింది.మూసీ ప్రక్షాళన పేరుతో మీరు చేస్తున్న అవినీతి, దోపిడిని వ్యతిరేకిస్తున్నాం. మూసీ ప్రక్షాళన కాదు.ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం లెక్కించే ఆదాయంలో రూ.15వేల కోట్లు వస్తే ఈ ప్రభుత్వంలో రూ.12వేల కోట్లకు ఆదాయం పడిపోయింది.ఇది ప్రభుత్వానికి చేతగానితనానికి నిదర్శనం.ప్రభుత్వాన్ని నడపడం చేతకాకపోతే దిగిపో.ఇప్పటికి 32 సార్లు ఢిల్లీకి వెళ్లి, మంత్రివర్గ విస్తరణ చేసే ధైర్యం లేని నువ్వు కేసీఆర్ గురించి మాట్లాడుతావా.ప్రజల పక్షాన ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటూ పడకుండా నిర్విరామంగా ప్రజల పక్షాన పోరాడుతాం... కొట్లాడుతాం. నిలబడతాం.

## వివాహ వేడుకల్లో హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు




టైమ్స్ ఆఫ్ వార్త-మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్ )

నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ముదిరాజ్- పద్మ దంపతుల ఏకైక కుమార్తె సౌమ్య- భరత్ కుమార్ దంపతుల వివాహం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం బట్లపల్లి లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి వర్యులునీ మర్యాదపూర్వకంగా కలిసిన దాసరి లవలేష్

టైమ్స్ ఆఫ్ వార్త-మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్ )

సూర్యాపేట శాసన సభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు దాసరి లవలేష్ అన్న , బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్ , కిరణ్ , నవీన్. తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
21-11-2024



# తెలంగాణకు ముమ్మాటికి కేసీఆర్ కలుపు మొక్కనే

**తెలంగాణను దగా చేసిన కేసీఆర్‌ను వెంటనే జైలులో పెట్టాలి**

**గత పాలకుల నిర్లక్ష్యం తోనే తెలంగాణ అప్పుల పాలు**

**ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మాజీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అనోక్ ఇంటి వద్ద ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబాటు తనానికి కారణమైన ఈ తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు గాదరి కిషోర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ ప్రాంతంలో నువ్వు చేసిన అరాచకాలు ఇసుక మాఫియా. భూములు దోచుకోవడం, దాచుకోవడం తప్ప మీ పార్టీకి ఏమీ తెలవదని ఎద్దేవా చేశారు. గత 70 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రీమతి ఇందిరా గాంధీ పేదవారి కోసం బల హీనుల కోసమే పోరాటం చేసిందన్నారు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నెలకొల్పి ఎస్సీ ఎస్టీలకు అధిక నిధులను అందిస్తూ వారికి ఇందిరమ్మ ఇళ్లను కూడా ఉచితంగా ఇచ్చిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఈ 10 సంవత్సరాల కాలంలో మాజీ సీఎం కేసీఆర్ చెప్పడమే తప్ప చేసింది ఏమీ లేదన్నారు ఆయన పేదవారికి ఇల్లు కట్టిస్తానని కట్టించిన ఇండ్లను కూడా పేదవారికి ఇవ్వకుండా ఈరోజు వరకు కూడా అవి బీటలు వారి పగిలిపోయి కుంగిపోతున్నాయని ఆ ఇండ్లను నిర్మించ డానికి ఎంతో డబ్బు వెచ్చించి నిరుపయోగం చేసిన కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పక తప్పదు అన్నారు. ఈరోజు ప్రజలపై కపట ప్రేమ వలక పోస్తూ ఏదో చేసినట్లుగా రాస్తారోకోలు ధర్నాలు ప్రజల కోసం చేస్తానని ప్రజల బాలు పడుతున్న కేటీఆర్ నీవు దోచుకున్నది దాచుకున్నది నిరూపించి జైలుకు పంపడం ఖాయమన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు వెనుకబడ్డ కులాలకు అధిక నిధులను వెచ్చించడం రాష్ట్రంలో విద్య వైద్య సౌకర్యాలు మెరుగుపరిచి అధిక నిధులను వెచ్చించడం ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ పరిపాలన జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసమే కార్యకర్తల కోసమే ఉన్నదని నిరూపించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, మాజీ సర్పంచ్ మిట్టకడుపుల అనోక్, దాసరి శ్రీనివాస్, పోలేపాక అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్ఎస్ యు ఐ యువజన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకోవాలి



**నూతన టెండర్లను పిలవడంలో అధికారుల నిర్లక్ష్యం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టెండర్ గడువు ముగిసి నెల కావస్తున్న కొత్త టెండర్ పిలవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విధులు లేక కార్మికులు ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు సింగరేణి ఆస్తులను కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తున్న, వారి టెండర్లను పిలవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. దీనినే నమ్ముకొని 48 కార్మికులు, వారి కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. అక్టోబర్ 27న టెండర్ ముగిసిన ఇప్పటివరకు కొత్త టెండర్ పై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో కార్మికుల భయాందోళనలు గురవుతున్నారన్నారు. సింగరేణి అధికారులు ఇప్పటికైనా స్పందించి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టెండర్ పిలిచి, కార్మికులందరిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు వికాస్, సంపత్, శ్రీధర్, మల్లేష్, రమేష్, గోపాల్, దినేష్, శ్రీనివాస్, మహేష్, బిక్షపతి, శంకర్, కే శ్రీనివాస్, కృష్ణ కాంత్, తిరుపతి లు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ సంస్థ నుంచి సేవా అవార్డు

**అందుకున్న ప్రముఖ న్యాయవాది, టిఎస్‌సివి అధ్యక్షుడు నర్రి స్వామి**



టైమ్స్ ఆఫ వార్త-మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్ )

హైదరాబాదులోని పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ లో మాతృదేవోభవ ఆర్గనైజేషన్ అనేక సంస్థల అను బంధంగా వివిధ రంగాల్లో సేవలందించిన వారందరికీ అవార్డులను అందజేయడం జరిగింది. సమాజంలో చైతన్యం కోసం తెలంగాణ సామాజిక చైతన్య వేదికను స్థాపించి అనేకమైన సేవా కార్యక్రమాలు చేస్తున్న నర్రి స్వామి కుర్మ కి అవార్డుని మాతృదేవోభవ సంస్థ అందజేసింది ఈ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సెంట్రల్ మినిస్టర్ వేణుగోపాల చారి, మాజీ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదినారాయణ ప్రస్తుత ఆది లీల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ డిజిపి సీ. ఎన్ గోపీనాథ్ రెడ్డి, మాతృదేవోభవ సంస్థ జాతీయ అధ్యక్షులు శ్రీధర్ జాతీయ వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షురాలు ఉదయలక్ష్మి నరి స్వామికి అవార్డు అందజేశారు ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక మందికి విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో ఉచిత సలహాలు సూచనలు తెలియజేస్తూ వైద్య రంగంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్రంలోని అతిరథ మహారధుల సమక్షంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మాజీ సెంట్రల్ మి నిస్టర్ లక్ష్మీ దేవమ్మ పేరు మీద ఈ అవార్డుని మాతృదేవోభవ సంస్థ ప్రధాన చేయడం చాలా సంతోషం కానీ ఈ అవార్డులు ప్రధానం కాదు ఈ అవార్డుల కంటే మానవ సేవ చేయడం ప్రజాసేవ చేయడంలోనే అత్యంత సంతోషం ఉంటుంది ప్రజాసేవ చేయడమే మా జీవితాలక్షమని నరి స్వామి కురుమ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ సంస్థ సభ్యులు వాసుదేవరావు, శ్రీవాణి, అంజలీదేవి, ప్రముఖ రియల్ టర్ నున్న శ్రీనివాసరావు, వందనం రాజు, డాక్టర్ లక్ష్మీ అన్నదాత, కొండలరావు సరిత తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డిని విమర్శించే అర్హత రేవంత్ రెడ్డికి లేదు

**ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ..**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని విమర్శించే అర్హత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని భారతీయ జనతా పార్టీ(బిజెపి)జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మండిపడ్డారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కిషన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పోరు బాట పడితే అప్పుడు రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సమైక్య ఆంధ్రకు మద్దతు తెలిపి, తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేయాలని చూసిన తెలంగాణ ద్రోహి అని విమర్శించారు. కిషన్ రెడ్డి చిన్న స్థాయి కార్యకర్త నుండి అనేక ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ, ప్రజలతో మమేకమై, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్రమంత్రిగా ఎదిగిన నాయకుడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలను వంద రోజులు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను మోసం చేసి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువై ఏడాది గడుస్తున్నా మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్, రైతులకు 15000 రూపాయల రైతు భరోసా, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయడంలో పూర్తిగా విఫలమై, అన్ని వర్గాల ప్రజలు మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. స్థానిక మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు మతిభ్రమించి, బిజెపి నాయకుల పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ బీజేపీ పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో వడ్ల కొనుగోలులో 5 నుండి 7 కిలోలు కట్టింగ్ పెడితే, రైతులు తరపున బిజెపి పోరాడితే అప్పుడు కాంగ్రెస్ పార్టీ మొద్దు నిద్ర వహించిందని ఘాటుగా విమర్శించారు. బిజెపి పార్టీ ప్రతి ఆరు నెలలకు వరి ధ్యానం కొనుగోలు సమయంలో ప్రతి మండలంలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి, వారి సమస్యలను అధికారులు తీసుకువెళ్లి, ఆ సమస్యల పరిష్కారిని కృషి చేస్తున్నామని తెలిపారు. బిజెపి నాయకులుపై మరొకసారి విమర్శలు చేస్తే సహించలేదన్నారు. ఎన్నికల సమయంలో అన్ని రకాల వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి, నేడు కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పి, రైతులు మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆరోపించారు. అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసే వరకు రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, దుర్గం అశోక్, పత్తి వెంకటకృష్ణ, ఆకుల అశోక్ వర్ధన్, ఎనగందుల కృష్ణమూర్తి, వెంకటరమణ రావు, జోగుల శ్రీదేవి, శ్రీకృష్ణదేవరాయలు, రాచర్ల సంతోష్, అక్కల రమేష్, బింగి ప్రవీణ్, మోటపలుకుల గురువయ్య, వంగపల్లి వెంకటేశ్వరరావు, అశ్విన్, సత్రం రమేష్, దార కళ్యాణి, బుడిమే విజయ్, బేర రామన్న, శైలేంద్ర సింగ్ లు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహకరించాలి

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న రాజన్న**

టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్ )



చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లక్కారంలోని SMR ఫంక్షన్ హాల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కలిమెకొలను శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య కమ్యూనికేషన్‌తో కలిసి పనిచేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వాన్ని నుంచి తీసుకున్నటువంటి నిర్ణయాలను ముఖ్య సమా చారాలను ప్రజలకు చేరవేస్తూ పనిచేస్తారు మీడియా మిత్రులు వివిధ సందర్భాల్లో ముఖ్యపాత్ర వహిస్తారు. అధికారులతో, రాజకీయ నాయకులతో స్నేహశీలిగా మృధుస్వభావంతో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు దోహదపడతారు. పాత్రికేయ మిత్రులకు ఇంటి స్థలాలు అలాగే చౌటుప్పలలో ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం సహరించాలని మీడియా మిత్రులు కోరడంతో చైర్మన్ స్పందించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు వారు అడిగిన ప్రెస్ క్లబ్ నిర్మాణాన్ని ఏర్పాటు చేపిస్తానన్నారు.

# భూమి పూజలో భాగస్వాములు కండి



**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న మాత శిశు ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లాలోని ప్రజలందరూ ఈ భూమి పూజ కృతువులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ములుగు సీతక్కలు హాజరవుతున్నట్లు తెలిపారు. 650 పడకాల సామర్థ్యం గల ఆసుపత్రిని భవిష్యత్తులో 1200 పడకల స్థాయికి తీసుకు వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆసుపత్రి నిర్మాణానికి 360 కోట్లు అవసరం కాగా, బడ్జెట్లో 50 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ రావు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అనుమతులు లేవని కేవలం మాతా శిశు ఆసుపత్రి నిర్మాణానికి మాత్రమే అనుమతి ఉందని ఆరోపించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సైతం అనుమతులు ఉన్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. మంచిర్యాలను ఉత్తర తెలంగాణకు తలమానికంగా, మెడికల్ హబ్ చేస్తానని హామీ ఇచ్చారు. నాలుగు తరాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. రెండున్నర ఏండ్లలో ఆసుపత్రి నిర్మాణం చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఈ సందర్భంగా ఆయన బిజెపి నేతలను ప్రశ్నించారు. తాను గెలిచిన 10 నెలల్లోనే హామీలు అమలు చేయలేదని విమర్శలు చేసే ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన కోట్ల ఉద్యోగాలు, స్విస్ బ్యాంక్ డబ్బు పంపిణీ ఏమైందని బిజెపి నాయకులను నిలదీశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి గనులు ప్రైవేట్ పరం కాకుండా సింగరేణికే దక్కేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే గొప్పోలు కారని బిజెపి నేతలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనిల్‌రెడ్డి దంపతుల అయ్యప్ప పూజా

**పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి వనంలో అనిల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా శేర్లింగం పల్లి శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ అరేక పూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హాజరై అయ్యప్ప పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ప్రసాద్, కాశినాథ్ యాదవ్, పోశెట్టిగౌడ్, ఆదర్శ్, రాజు తదితరులు ఉన్నారు.

## జెఎన్‌టియూహెచ్ యూనివర్శిటీలో యోగ మెన్ అండ్ ఉమెన్ జట్లు ఎంపిక..

**ఎంపికైన క్రీడాకాలను అభినందించిన డిస్ట్రిక్ట్ యోగా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి.సురేంద్రనాథ్, నల్లగొండ అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం జెఎన్టిహెచ్ యూనివర్సిటీలో నిర్వహించిన యోగ మెన్ అండ్ ఉ మెన్ జెట్లను సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ జెఎన్టిహెచ్ యునివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్గొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు కైట్ యూనివర్సిటీ భువనేశ్వర్ లో డిసెంబర్ 24 నుంచి 28 వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొన్నట్లు సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ దిలీప్ తెలిపారు. జెఎన్ టి యూ హెచ్ ఇండోర్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటుచేసిన యోగా హాల్లో ఈ సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. సెలక్షన్స్ లో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ యోగా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి. సురేంద్రనాథ్ పాల్గొని ఎంపికైన క్రీడాకాలను అభినందించడం జరిగింది..





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
21-11-2024
4

# మంత్రుల పర్యటనకు పటిష్ట బందోబస్తు

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి

### భద్రతా, బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గురువారం సూపర్ స్పెషాలిటీ, మాతా శిశు ఆసుపత్రుల శంకుస్థాపనకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. బుధవారం ఆయన మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్ తో కలిసి భద్రత, బందోబస్తు ఏర్పాట్లను, శంకుస్థాపన చేసే స్థలాన్ని, సభా వేదికను సందర్శించి, భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై సంబంధిత అధికారులతో చర్చించి, మంత్రులు పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీసు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, మంత్రుల పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్‌సి రాజు, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ సిఐ ప్రమోద్ రావు, ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహించవద్దు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని అందుగుల పేట గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీలో మొక్కల పెంపకం పటిష్టంగా చేపట్టి వాటిని సంరక్షించాలని, మొక్కలకు నీరు సమృద్ధిగా పట్టించాలని వన సేవక్ లను ఆదేశించారు.

## డిసెంబర్ 9న నాలుగవ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికుల జేబిసిసిఐ (11వ వేజ్ బోర్డ్) స్టాండర్డ్ డైజేషన్ కమిటీ నాలుగో సమావేశం రాయ్ పూర్ లో నిర్వహించడం జరుగుతుందని కోలిండియా యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సమావేశంలో బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందంలోని అంశాలపై చర్చించి, నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఈ సమావేశానికి కోల్ ఇండియా యాజమాన్యంతో పాటు దాని అనుబంధ సంస్థలు, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు హాజరవుతుండగా, జాతీయ కార్మిక సంఘాలైన బిఎంఎస్, హెచ్ఎంఎస్, ఏఐటియుసి, సిఐటియు నాయకులు హాజరవుతున్నారు.

## దోబీఘాట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కె.పి.హెచ్.బి కాలనీ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి బ్రాహ్మణ సంఘ భవనం, దోబీఘాట్ ప్రాంతాలను జిహెచ్ఎంసి డిసి వంశీ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దోబీ ఘాట్, బ్రాహ్మణ సంఘ భవనం చుట్టూ నిర్మించే ప్రహరీ గోడ పనులను త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా వాటికి సంబంధించిన గేట్లను ఏర్పాటు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఇ శ్రీనివాస్, డి ఈ శ్రీదేవి ఏఈ సాయి ప్రసాద్, రాజేష్ రాయ్, మందలపు సాయిబాబా చౌదరి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణితోనే కోల్ బెల్ట్ ప్రాంతానికి మనుగడ

### సిపిఎం సంతకాల సేకరణకు విశేష స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:




సింగరేణి తోనే కోల్ బెల్ట్ ప్రాంతానికి మనుగడ ఉంటుందని, బొగ్గు గనుల వేలంపాటలను రద్దుచేసి, సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో చేస్తున్న సంతకాల సేకరణకు ఈ ప్రాంత ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ లు తెలిపారు. సింగరేణి పరిరక్షణకై సిపిఎం చేస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు బుధవారం ఏరియాలోని సివిక్ కార్మికుల అడ్డాలో, మార్కెట్ ఏరియా, వివిధ బస్తీల్లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి ప్రాంతంలో వివిధ వృత్తులు, పనులు, వ్యాపారాలు, కూలి పనులు చేసుకుంటున్న వేలాది కుటుంబాలు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న బొగ్గు బ్లాకుల వేలంపాట మూలంగా భవిష్యత్తులో రోడ్డుపాలు కావడం జరగబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అనేక బొగ్గు గనులు, విభాగాలు మూతపడడంతో కోల్ బెల్ట్ ప్రాంతం మనగాడకే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. హిందువుల కోసమే పని చేస్తున్నామని చెప్పుకుంటున్న బిజెపి మోడీ ప్రభుత్వం ఈ ప్రాంతంలో వేలాది మంది ఉన్న హిందువుల వారికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికీ బొగ్గు గనులు మూతపడి, కార్మికులతో పాటు వేలాది మంది ప్రజల ఉపాధి పోతుందని, కోల్ బెల్ట్ ప్రాంతమంతా జన సంచారం లేని ప్రాంతాలుగా, బ్రతుకుతెరువులేని ప్రాంతాలుగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కాస్త బతుకుదెరువును సైతం లేకుండా చేయడం కోసం బొగ్గు గనుల వేలంపాట పేరుతో కార్పొరేట్ సంస్థల అధిపతులైన అధాని, అంబానీ లకు కట్టబెట్టడం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బొంద పెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇదే కొనసాగితే కోల్ బెల్ట్ ప్రాంతంలో వివిధ వ్యాపారులు, పనులు చేసుకుంటు బతుకుతున్న వారి జీవితాలు ఆగమ్య గోచరంగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత ప్రమాదం పొంచి ఉన్న గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతము అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వేలం పాట రద్దు చేయాలని, సింగరేణికి బొగ్గు గనులు ఇవ్వాలని మాట్లాడలేదని విమర్శించారు. వీరి వైఖరి చూస్తుంటే బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వేరైనా ఒకే ఎజెండాతో వారు పనిచేస్తునచనట్లుగా కనిపిస్తుందన్నారు. ప్రజలు, కార్మికులు ఈ మూడు పార్టీల వైఖరిని ఎండగట్టాలని, ప్రతి బొగ్గు గనులను సింగరేణికే ఇచ్చే విధంగా పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## గెలిచిన, ఓడిన కార్మికుల పక్షానే ఏఐటియుసి

### కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరుబాట

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ఏఐటియుసి యూనియన్ గెలిచిన, ఓడిన నిరంతరం కార్మికుల పక్షానే నిలుస్తూ, కార్మిక సమస్యల పరిష్కారానికి కోసం ఆందోళనలకు సైతం వెనుకాడబోమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు స్పష్టం చేశారు. ఏరియాలోని కేకే 5 గని పై యూనియన్ గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ అధ్యక్షతన కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గనిలో కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందజేయాలని, తీవ్రమైన చలికి వణుకుతూ పనిచేస్తున్న ట్రామర్ ఉద్యోగులకు, మెన్ ఇంక్లైన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు వెంటనే గరం కోట్లు ఇవ్వాలని, సర్ఫేస్ బంకరపై శిథిలావస్తులో రేకులు ఉన్నాయని, వాటిని మార్చాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నాణ్యమైన గ్లౌజులు, షూసు తదితర రక్షణ పనిముట్లు, టెక్నీషియన్లకు షెడ్లు, ఉద్యోగులకు లాకర్ సదుపాయం కల్పించాలన్నారు ఎంవీటీసీ నుండి పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణం జరగలేదని, పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్నప్పటికీ, యాజమాన్యం కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే, ఎర్రజెండా యూనియన్ గా పోరుబాట, ఆందోళనలు తప్పమన్నారు. నవంబర్ 21న జరుగు కార్పొరేట్ స్ట్రక్చర్ కమిటీ సమావేశాలలో ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా, పెర్క్స్ పై ఐటి రద్దు, సొంతింటి పథకం




అమలుకు కృషి చేస్తామని తెలియజేశారు. కొన్ని సంఘాలు పనిగట్టుకుని ఏఐటీయూసీ గుర్తింపును జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని, ఏఐటియుసి పెట్టే పోస్టు కార్మిక సమస్యలపై, ప్రభుత్వంపై, యాజమాన్యంపై పెడితే బాగుంటుందని సూచించారు. అనంతరం కార్మిక సమస్యలపై గని మేనేజర్ ప్రదీప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేమ్ లాల్, సేఫ్టీ కమిటీ నాయకులు మేకల సంతోష్, సొట్ట కొండయ్య, గోవిందుల రమేష్, గుమ్మడి సంపత్, ఊదారి శ్రీకాంత్, జువ్వాది శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, హేమచందు, ఓ శ్రీకాంత్, పంగ చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

## కోల్ ఇండియాలో ఏరియా ఖ్యాతిని చాటాలి





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియా క్రీడాకారులు, కల్చరల్ కళాకారులు కోలిండియా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి ఏరియా ఖ్యాతిని చాటేలా చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఏరియా ఏజీఎం వెంకటరమణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు తెలిపారు. ఏరియా వర్క్ షాప్ లో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యూనియన్ పిట్ కార్యదర్శి సిహెచ్పి శర్మ అధ్యక్షతన స్పోర్ట్స్, బాడీ బిల్డింగ్, కల్చరల్ మీట్ లో కంపెనీ స్థాయిలో పాల్గొని, ప్రథమ బహుమతి సాధించి, కోలి ఇండియాకు ఎంపికైన వర్క్ షాప్ లోని ఉద్యోగులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఏజీఎం వెంకటరమణ, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా బాడీ బిల్డింగ్ లో కోల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించిన బత్తుల వెంకటస్వామి ని శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. అదేవిధంగా కల్చరల్ వింగ్లో ఆర్కెస్ట్రాలో నైపుణ్యం ప్రదర్శించి, కంపెనీ స్థాయిలో ప్రథమ బహుమతి మృతి సాధించి, కోలిండియాకు ఎంపికైన దేవిడ్సన్ అండ్ బృందం సభ్యులైన సాధనవేణి ప్రభాకర్, హేమంత్ కుమార్, ఎగేట్టి రాజేశ్వరరావు, బాల్ బ్యాడ్మింటన్ లో ప్రథమ బహుమతి సాధించిన పెద్దపల్లి బానయ్య లతో పాటు కల్చరల్ టీం మేనేజర్, ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లను, వెయిట్ లిఫ్టింగ్ కెప్టెన్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు లను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరమణ, సత్యనారాయణ లు మాట్లాడుతూ, క్రీడలు, కల్చరల్ కార్యక్రమాలు ఆరోగ్యానికి, ఆనందానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. సింగరేణిలో క్రీడలకు, కల్చరల్ కళాకారులను సింగరేణి యాజమాన్యం ప్రోత్సహించి, సహకరిస్తుందని, ఏ ప్రభుత్వ రంగ సంస్థలలో ఇలాంటి ఆనవాయితీ లేదన్నారు. సింగరేణి మాత్రమే వీటిని ప్రోత్సహిస్తూ, సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ డివైజియం కృష్ణారెడ్డి, ఇంజనీర్లు శంకర మూర్తి, సత్య గౌడ్, నాగుల శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ తోట వెంకటస్వామి, వర్క్ షాప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శేఖర్ పై దాడి చేసిన రసూల్‌కు రిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ భర్త చంద్రశేఖర్ పై దాడి చేసిన వ్యక్తి షేక్ రసూల్ ను పోలీసులు రిమాండ్ చేశారు. నాగారం ప్రాంతంలో జరిగిన ఈ దాడి అనంతరం నిందితుని ఆచూకీ కోసం పోలీసు యంత్రాంగం నాలుగు బంధాలు అదే రోజు రాత్రి రసూల్ పోలీసులకు దొరికిపోయాడు. రసూల్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు మంగళవారం సాయంత్రం వైద్య పరీక్షల నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడి నుంచి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. దీంతో నిందుతుడికి 14 రోజులు రిమాండ్ విధించి నిజామాబాద్ సెంట్రల్ జైలుకు తరలించారు.



## ప్రజా పాలన కళా యాత్రను విజయవంతం చేయాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తైన సందర్భంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కళా యాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం డిసెంబర్ 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనుంది. సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాయాత్ర ప్రదర్శనల కోసం వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థ, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు, అన్ని మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. ప్రతి రోజు మున్సిపాలిటీల్లోని ఆయా వార్డులు, మండలాల పరిధిలోని మూడు గ్రామాల్లో 12 మంది సభ్యులతో కూడిన కళాబృందం ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎన్. పద్మశ్రీ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
21-11-2024


**మరిపెడ దేవస్థానం పొలం కబ్జాకు గురికాకుండా కాపాడండి**



### ఈవో సమత కు రఘురాం శర్మ ఫిర్యాదు

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

మరిపెడ మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ దేవుని మాన్యాన్ని పరిశీలించడం కోసం మానుకోట డివిజన్ ఈవో సమత మరిపెడ దేవస్థానానికి వచ్చిన సందర్భంగా ఆలయ అర్చకులు రఘురాంశర్మ ఘన స్వాగతం పలికి వారికి సన్మానం చేసారు. అనంతరం దేవస్థానం సమస్యలు వివరించారు.ఆలయ మన్యం దాదాపు రెండు ఎకరాల పైచిలుకు ఉన్నదని అది కబ్జాకు కాకుండా కాపాడాలని ఈవో సమత కి విన్నవించారు దాంతోపాటు మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్‌కి ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని అధికారులకు ఎంత చెప్పినా కూడా పెడచెవిన పెడుతున్నారని దేవుని మాన్యం కాపాడాలని పలుమార్లు విన్నవించినప్పటికీ చూసి చూడనట్టు వెళుతున్నారన్నారు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి దేవుని మాన్యాన్ని కాపాడాలని అన్నారు.యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ మానుకోట జిల్లాలో వివిధ దేవస్థానాలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి భక్తులకు కనీస మౌలిక సదుపాయాల తో పాటు కళ్యాణ మండపాలు దేవస్థానాలకు అధిక నిధులు కేటాయించి కనీస సౌకర్యాలు కల్పించకపోతే యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# విద్యా వ్యవస్థను పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి

## విద్యా బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ మంత్రిత్వ శాఖ ఉన్నప్పటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ఆరోపించారు. ఏఐఎఫ్డిఎస్ జిల్లా కమిటీ సమావేశం బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా, ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర బాలికల కన్వీనర్ మాస్ సావిత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించిందని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని, ఎన్నికల సమయంలో, వివిధ సందర్భాల్లో తాము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థి, యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి



చేశారని,ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారని తెలిపారు. విద్యాశాఖ సైతం ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకున్నాడని,కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం సైతం నిర్వహించని పరిస్థితిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. సాక్ష్యాత్తు విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారని,కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల నుండి మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని, గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారని ,అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరిగిందని,విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం లేదని, సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యత తో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇవన్ని సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారని తెలిపారు. విద్యార్థుల కోర్సులు పూర్తి అయినా కళాశాల యాజమాన్యాలు ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగ%శీ%పై సమీక్ష నిర్వహించి, సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాహుల్,శేఖర్, మహేందర్, అనిల్,క్రాంతి, పార్టీ నాయకులు పసులేటి వెంకటేష్,ఆరెపల్లి రమేష్,సతీష్ లు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలి

### మండల వ్యవసాయ విస్తారణ అధికారి ముత్యం తిరుపతి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

రైతులు వరి కొయ్యకాళ్లు కాల్చి వద్దని, పొలంలోనే కలియ దున్నుకోవాలని, పంట వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. మండలంలోని నార్లాపూర్ శివారు రైతులకు బుధవారం వరి కొయ్య కాళ్ళు కాల్చడంతో కలుగు దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,వరి కొయ్యకాళ్లు కాల్చుట వలన భూ కాలుష్యంతో పాటు భూతాపం పెరుగుతుందని తెలిపారు. సాధారణంగా రైతులు వానాకాలం పంటలో హార్వెస్టర్ల తో వరి కోతలు చేపట్టడం చేత నేలకు ఎక్కువ ఎత్తులో వరి పైరు కోయడంతో వరి కొయ్యలు ఎక్కువ వుండి,తదుపరి పంట సాగుకు అనుకూలత కోసం రైతులు కొయ్యలను కాల్చి దమ్ము చేస్తారని, ఈ విదంగా చేయడం వలన మంటలతో ఏర్పడు వేడికి భూమి సారాన్ని పెంచు వివిద సూక్ష్మజీవుల చర్యలకు విఘాతం కలిగి, భూమి నిర్జీవంగా మారుతుందని, దీంతో పంటను ఇచ్చు శక్తి కోల్పోతుందని వివరించారు. అదేవిధంగా వరి కొయ్యలు కాల్చుట వలన ఏర్పడు పొగ చలి కాలంలో కురిసే మంచుతో కలిసి పొగమంచుగా ఏర్పడి, వాతావరణాన్ని కలుషితం చేస్తుందని తెలిపారు. దీంతో వెలువడే కార్బన్ ఉద్గారాలతో ఓజోన్ పొరకు నష్టం వాటిల్లి, అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమిని చేరడంతో మనుషులకు,సకల జీవ జాతికి శ్వాశ కోశ వ్యాధులతో పాటు,రక రకాల క్యాన్సర్లకు మూల కారణం అవుతుందన్నారు. దట్టమైన పొగమంచుతో రవాణా సౌకర్యానికి విఘాతం కలుగుతుందని, మొక్కల కిరణజన్య సంయోగ క్రియలు కుంటుపడి,



దిగుబడులు తగ్గుతాయని తెలిపారు. రైతులు తదుపరి పంటకు,పొలం మడుల నిండా నీళ్లు ఉంచి, రోటావేటర్ సాయంతో కలియ దున్ని, ఎకరాకు మూడు బస్తాల సింగల్ సూపర్ ఫాస్ఫేట్ వేసి, నాలుగు నుంచి ఐదు రోజులు మురగనీయుట వలన బాగా కుళ్లి, నాణ్యమైన సేంద్రియ ఎరువుగా మారుతుందని, దీంతో నేలలో సూక్ష్మ జీవుల చర్యలు పెరిగి భూసారం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగులంతా సంఘటితమై హక్కుల సాధనకు కృషి చేద్దాం

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకోవడం కోసం ఉద్యోగులంతా సంఘటితమై సమస్యలను పరిష్కరించుకుందామని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ టీఎన్జీవో యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసి టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా సభ్యత్వ నమోదు ప్రాముఖ్యతను తెలియజేసి, యూనిట్ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్టుగా తెలియజేస్తూ సమస్యలు ఏమైనా ఉంటే తెలుపాలని, వాటిని రెండు లేదా మూడు రోజుల్లో సమస్యలను విడతలవారీగా పరిష్కరించుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులందరూ సంఘటితమై ఉద్యోగుల హక్కుల సాధన కొరకై కృషి చేద్దామని అన్నారు. టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం అనంతరం టీఎన్జీవో నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆర్మూర్ యూనిట్ పక్షాన, వివిధ శాఖల పక్షాన సుమన్ కుమార్ ను, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, కోశాధికారి టి. దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, గంగా కిషన్, జాఫర్ హుస్సేన్, అతిక్ హుస్సేన్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు ఆకుల ప్రసాద్, వనమాల సుధాకర్, టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు షికారి రాజు, గోవర్ధన స్వామి, వివిధ శాఖల నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి

### రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

కాంగ్రెస్ భవన్ లో భారత్ మొదటి మహిళా ప్రధాని ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నరాని, ఆమె ప్రధాన మాంత్రిక ప్రపంచ దేశాల సరసన భారత్ దేశాన్ని ఉన్నతమైన దేశంగా నిలబెట్టిందని, బ్యాంకుల జాతీయకరణం చేయడం, ఘరీభీ హటావో నినాదం, హరిత విప్లవం, 20 సూత్రాల పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశ ప్రజల అభివృద్ధి కృషి చేశారని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ మరణించిన రోజున ఉత్తర భారతం అంధకారంలోకి వెళ్లిందని, ఆమె మరణించిన రోజున పోచంపాడులో సభ నిర్వహిస్తున్న మేము అత్యవసరంగా డిల్లీకి వెళ్లడం జరిగిందని, ఆమె మరణాంతరం రాజీవ్ గాంధీ ప్రధానిగా భద్యాలు చేపట్టి దేశాన్ని ముందుకు నడిపారని, ఇందిరా గాంధీ కుటుంబం ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన కుటుంబమని కొనియాడారు. ప్రతి ఒక్క కార్యకర్త రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికి టికెట్ వచ్చిన అందరూ కలిసి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డీ రాజారెడ్డి, జిల్లా సేవాదళ్ సంతోష్, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీథం, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్, డిసిసి డెలిగేట్ ప్రమోద్, మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ, ఉష, మలైకా బేగం, విజయలక్ష్మి, ధర్మ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సాయిలు సంగెం, మాజీ మేయర్ ఆకుల సుజాత, అపర్ణ, సాయి కుమార్, అడెం ప్రవీణ్ కుమార్, ముషు పటేల్, స్వప్న, ఆకుల మహేందర్ పాల్గొన్నారు.

## డిఈవోను కలిసిన టిపిటిఎఫ్ నూతన కార్యవర్గం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



టిపిటిఎఫ్ నూతన కార్యవర్గం సభ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి, విద్యాశాఖ కార్యాలయ సిబ్బందితో కలిసి పరిచయం చేసుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పై చర్చించి విజ్ఞాపన పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి అరవింద్, ఉపాధ్యక్షులు గంగా ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రావు, గోపి లింగయ్య, ప్రవీణ్ అప్పారావు, దుర్గా దాస్, రాజేంద్రప్రసాద్, రాములు పాల్గొన్నారు.

## మోడీ హయాంలో వినియోగదారులకు మెరుగైన రక్షణ

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక వినియోగదారుల రక్షణ చట్టంలో అనేక రకాల సంస్కరణలు తీసుకువచ్చారని, వినియోగదారుల రక్షణ కొరకు పగడ్బందీ చర్యలు తీసుకోబడ్డాయని నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. నిజామాబాదులోని మహేశ్వరి భవన్లో కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ ) జాతీయ సదస్సులో భాగంగా మంగళవారం నిర్వహించిన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండ్య విశిష్ట అతిథిగా, జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా లక్ష్యంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. వినియోగదారుల రక్షణ కోసం స్వచ్ఛందంగా సిసిఐ రెండు రోజులపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామి అయిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులను ఎమ్మెల్యే స్వయంగా అభినందించారు. దేశవ్యాప్తంగా వినియోగాదారులకు వెన్నుదన్నుగా సిసిఐ జాతీయ అధ్యక్షుడు ప్రీతి పాండ్య,వినియోగదారుల రక్షణ చట్టం పరిధిలో దేశవ్యాప్తంగా వినియోగదారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక సంస్థగా కన్స్యూమర్ కాన్ఫిగరేషన్ ఆఫ్ ఇండియా సి సి ఐ గుర్తింపు పొందింది అన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో దశాబ్దాల కాలంగా వినియోగ ఉద్యమంలో అనుభవజ్ఞులైన నిష్ణాతులైన ప్రతినిధులతో సిసిఐ ఏర్పడ్డాయి క్రియాశీలక భూమిక నిర్వహిస్తున్నదన్నారు. భారత ప్రభుత్వం వినియోగదారుల సంక్షేమం కొరకు తీసుకునే అనేక రకాల చర్యలలో సంప్రదిస్తున్నారన్నారు. ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, రాజుల రామనాథం, యాటకర్ల దేవేశ్, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మి, ప్రవళ్లిక ఆద్వర్యంలో నేటి వినియోగదారుల జాతీయ సదస్సు జరిగింది. మునిసిపల్ అడిషనల్ కమిషనర్ యన్. శంకర్, జిల్లా మహిళా సంక్షేమ అధికారి యస్. కె. రసూల్ బీ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి. వాసురాంలు వినియోగదారుల హక్కుల ప్రాదాన్యత, ఆహార కల్తీ పై అవగాహన కల్పించారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్టు ఎంపికల ప్రక్రియ పూర్తి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక ప్రక్రియ పూర్తయింది. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు కన్నడ జిల్లా పరిషత్ హైస్కూల్లో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల జూనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 80 మంది క్రీడాకారిణిలు పాల్గొన్నారని కార్యదర్శి సురేందర్ తెలిపారు. వీరిని జట్లుగా విభజించి పోటీలో నిర్వహించారు. ఇందులో మంచి ప్రతిభ కనబరిచిన 20 మంది క్రీడాకారినీలను శిక్షణా శిబిరానికి ఎంపిక చేశామన్నారు. ఈ ఎంపిక ప్రక్రియను నిజాంబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు గంగ మోహన్ చక్రు, సంఘ బాధ్యులు విద్యాసాగర్ రెడ్డి, జడ్పిహెచ్ఎస్ కల్లెడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్సార్ నాగరాజు అతిథులుగా పాల్గొని ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఈ ప్రక్రియలో ఎంపికైన క్రీడాకారులు 46 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యాండ్బల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్, ఫిజికల్ డైరెక్టర్ లు సునీత, మాధురి, రమణ, నరేంద్ర చారి అనూష, సంజీవ్, కిషోర్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాహుల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్.. నలుగురు నిందితుల అరెస్ట్

విశాఖపట్నం: ప్రేమ, పెళ్లి పేరుతో దగ్గరై ఓ యువతిని నమ్మించిన యువకుడు ఆమెను బలవంతంగా అనుభవించడమే కాక స్నేహితులతో కలిసి లైంగికదాడి చేసిన దారుణ ఘటన విశాఖలో కలకలం రేపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు వంశీతో పాటు అతని స్నేహితులు ఆనంద్, జగదీశ్, రాజేశ్‌లను బుధవారం అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. నిందితుల్లో ముగ్గురు న్యాయ విద్య అభ్యసిస్తున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 21-11-2024


## ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు చేస్తే

# ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

### మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బడా బాబులకు కొమ్ముకాసే రేవంత్ రెడ్డి మూసి.. మూసి పరివాహక ప్రాంతంలో నిరుపేదలపై విరుచుకుపడిందని ఆయన ఆరోపించారు. హైడ్రా పేరుతో కష్టపడి నిర్మించుకున్న పేదల ఇళ్లను ధ్వంసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎన్నికలకు ముందుగా హామీలు ఇవ్వడం ఎన్నికల తర్వాత వాటిని విస్మరించడం కాంగ్రెస్ నైజం అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పరిపాలనపై నేటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయాలని అప్పుడు వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని ఆయన డిమాండ్ చేశారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇక్కడ పరిస్థితి ఇలా ఉండగా మహారాష్ట్రకు వెళ్లి ఎంతో అభివృద్ధి చేసినట్టు రైతులను ఆదుకున్నట్టు అబద్ధాలు చెబుతున్నారని, తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని మహారాష్ట్రలో ప్రకటించడం సిగ్గుచేటు అని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ మూలకైనా వెళ్లి ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజల అభిప్రాయాలను సేకరిద్దామని, ఒక్కరైనా 6 గ్యారంటీలు నెరవేరాయని జవాబు ఇచ్చి సమర్థించిన తాను తన పదవికి రాజీనామా చేస్తానని ప్రశాంత్ రెడ్డి సవాల్ విసిరారు. అదేవిధంగా రైతులు పండించిన ధాన్యానికి బోనస్ గా ఇచ్చే రూ.500లు వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ఎంత డబ్బు రైతులకు ఇచ్చారు వివరాలు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మంత్రులే సీఎం పదవిపై కన్నేసి ఆశతో ఉన్నారని ఆయన ఆరోపించారు. సంగారెడ్డిలో మహేష్ కుమార్ గౌడ్ తమ పార్టీ అయినా బిఆర్ఎస్ పై అహంకారపురితంగా వ్యాఖ్యలు చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ఖాళీ అవుతుం దంటు చిలక జోస్యం చెబుతున్నారని తమ పార్టీని నిర్వీర్యం చేసే దమ్ము ఎవరికీ లేదని ప్రశాంత్ రెడ్డి ఆవేశపూరితంగా అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముందుగా పార్టీ వ్యవహారాలను చక్కబెట్టుకోవాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో ఏ ఒక్కరిని కదిలించిన కాంగ్రెస్ పార్టీ పాలనపై దూషణలకు దిగుతున్నారని ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో ఏ పార్టీకి రానంత చెడ్డ పేరు కాంగ్రెస్ పార్టీకి వచ్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు తమ పదవులు ఎక్కడ పోతాయన్న భయంతో ఢిల్లీలో 11 అప్పుజెబుతున్నారని ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి పార్టీలో ఉంటాడో లేడో భవిష్యత్తులో తెలుస్తుందని కాంగ్రెస్ పార్టీ వాళ్లు కన్నేసి ఉంచాలని ఆయన సలహా ఇచ్చారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, జడ్పీ మాజీ చైర్మన్ విట్టల్, నగర అధ్యక్షుడు రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దండు శేఖర్ పై జరిగిన దాడిని సిపిఎం ఖండిస్తుంది

### జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగర మేయర్ దండు నీతు కిరణ్ భర్త దండు శేఖర్ పైన నిన్న నాగారం ప్రాంతంలో దాడి చేసి హత్య ప్రయత్నం చేయటాన్ని సిపిఎం పార్టీ ఖండిస్తున్నదని జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు తెలిపారు. దాడులు చేయటం ద్వారా గాని, హత్యలు చేయటం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చల ద్వారా కానీ చట్టసభల ద్వారా కానీ సమస్యలను పరిష్కరించుకోవటానికి ఆకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ రకమైన దాడులను ప్రోత్సహించటం ఎవరికి సరైంది కాదని, అలాంటి పద్ధతులను విడనాడాలని, నిజాంబాద్ నగరంలో ప్రశాంత వాతావరణన్ని కొనసాగించాలని ఆయన తెలిపారు. అయితే కొద్దిమంది రాజకీయ నాయకుల ప్రోత్బలంతో ప్రజల ఆస్తులను, భూములను స్వాధీనం చేసుకోవటానికి ప్రయత్నించుతున్నారని, దాంతోపాటు ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారని ఆయన అన్నారు. అటువంటి వారిపైన ప్రభుత్వము, పోలీసు యంత్రాంగం సకాలంలో చర్యలు తీసుకుంటే ఈ రకమైన అలజడలు జరగవని ఆయన తెలిపారు. దండు శేఖర్ పైన దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఎటువంటి జరగకుండా కఠినంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నూర్జహాన్, నాయకులు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన జీవన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయము చంద్రశేఖర్ కాలనీలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అథితిగా సి. హెచ్. జీవన్ రావు (రిటైర్డ్ పోలీసాధికారి ) హాజరయ్యారు. ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు పి. బుగ్గారెడ్డి గ్రంథాలయాధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పట్టెం మధు సహాయ గ్రంథపాలకులు అధ్యక్షతన వహించారు. సిబ్బంది స్వామి, గంగారం పాఠకులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు తొర్లికొండ జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్బాల్ పోటీలకు తరలికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లుపాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. గంగ మోహన్ తెలిపారు. ఈనెల ఇటీవల నిర్మల్ జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర బేస్ బాల్ అండర్-17 పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు బాలుర విభాగంలో సంకపల్లి శశికుమార్,%ఎ%బాలికల విభాగంలో ర్యపాన్ గంగోత్రి జిల్లా జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారన్నారు. దీంతో డిసెంబర్ 2 నుంచి 6 వరకు ఢిల్లీలో జరిగే స్కూల్ గేమ్స్ అండర్-17 బేస్ బాల్ పోటీల్లో పాల్గొంటారని గంగ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ బేస్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్ అభినందించి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ పోటీలలో రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ క్రీడా రంగంలోనూ ప్రాతినిధ్యం వహించడం ఒక వ్యక్తికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఇది శారీరక బలాన్ని మాత్రమే కాకుండా మానసిక అభివృద్ధిని పెంపొందిస్తుందని తెలిపారు . అందుకే ప్రతి విద్యార్థి ప్రతిరోజు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, డాక్టర్ నరసింహారావు, సునీత కృష్ణ మాలతి, గౌతమి, పల్లె గంగాధర్, ఓఎస్ శేఖర్ పాల్గొన్నారు.

## నేత్రాల పరిరక్షణనే ప్రధానం

### జిల్లా జడ్జి సునీత కుంచాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శరీరం నయనం ప్రధానమనే నానుడి నిత్యజీవనంలో ఆచరరోగ్యం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల కోరారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ సౌజన్యంతో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి నిర్వహించిన కంటి వైద్యశిబిరంను జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ అసనియేషన్ సమావేశపు హాల్ లో ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. మానవ శరీరంలో కళ్ళు ప్రధాన అవయవాలని, కంటి చూపుతో విశ్వాన్ని దర్శించవచ్చని ఆమె తెలిపారు. మనిషి మరణాంతరం నేత్రాలను మరో మనిషికి దానం చేసే గొప్ప అవయంగా వైద్యపరిభాషలో పేర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. నేత్రధానం వలన మరికొందరు ప్రపంచాన్ని చూడగలుగుతున్నారని ఆమె అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ సామాజిక దృక్పథంతో వైద్యారోగ్య శిబిరం నిర్వహించడాన్ని జిల్లాజడ్జి ప్రశంసించారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పని ఒత్తిడికి లోనవుతారని దాని వలన కళ్లపైన ప్రభావం పడుతుందని అన్నారు. కంప్యూటర్లు, సెల్ ఫోన్స్, ల్యాప్ ట్యాప్, ట్యాబ్ ల వినియోగం వలన నేత్రాలు రకరకాల అనారోగ్య సమస్యలపాలు అవుతున్నాయని, దీనిని అధిగమించడానికి కంటి వైద్యపరీక్షలు చేసుకోవాలని అన్నారు. డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి డాక్టర్ శరత్ జోషి, ఆస్పత్రి అప్తమలిస్ట్ విభవ్ చరణ్ గౌడ్, గణేష్, సంజయ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ గవర్నమెంట్ ప్లీడర్ వెంకట రమణ గౌడ్, న్యాయవాదులు ఎం. లక్ష్మణ్, కవిత రెడ్డి, అంజలి, రజిత, అరెటి నారాయణ, రాణదేశ్, మానిక్ రాజు, విగ్నేష్, చింతకుంట సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ భర్త పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

### చికిత్స పొందుతున్న శేఖర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగర మేయర్ భర్త దండు శేఖర్ పై జరిగిన దాడిలో తీవ్ర గాయాలపాలై ప్రుడెన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శేఖర్ ను నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు శేఖర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నిందితుడు ఏ పార్టీ వారైనా వారి వెనుక ఎవరు ఉన్న కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేసారు. సమస్య ఏదైనా చట్టాన్ని చేతిలోకి తీసుకొని వ్యక్తిగతంగా దాడులకు దిగడం సరైన పద్దతి కాదన్నారు. తప్పు చేస్తే పోలీస్ వ్యవస్థలు, న్యాయస్థానాలు ఉన్నాయి అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లాఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ ప్రవళిక, శ్రీధర్, నాయకులు భాస్కర్, మఠం పవన్, ఇందూరు సాయి, ముత్యాల సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట డీసీఓ శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## సకాలంలో రైతులకు బిల్లుల చెల్లింపులు జరగాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ జరిగిన వెంటనే ఆన్లైన్ లో ఓపీఎంఎస్ వివరాలను నమోదు చేసేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలన్నారు. మాక్లూర్ మండలం ఒడ్డాట్ పల్లిలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం ఎంత, రైస్ మిల్లులకు ఎంత పరిమాణంలో ధాన్యం రవాణా చేశారు, బిల్లుల చెల్లింపులు ఏ మేరకు జరిగాయి తదితర వివరాలను నిర్వాహకులకు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించిన అనంతరం రైస్ మిల్లుల వద్ద ఎక్కడైనా తరుగు, కడ్తా పేరిట కోతలు అమలు చేస్తున్నారా అని రైతులను ఆరా తీశారు. ఇప్పటివరకు అలాంటిదేమీ లేదని, కొనుగోలు కేంద్రాల్లోనూ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని రైతులు తెలిపారు. ఏఈఓ ధ్రువీకరణ పత్రాన్ని జతపరుస్తూ, ఆన్లైన్ లో సన్న ధాన్యం వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని, సరిపడా గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే సింహభాగం ధాన్యం సేకరణ జరిగినందున, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట డీసీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు 50% ఖర్చు చెల్లించాలని అసెంబ్లీలో డిమాండ్ చేస్తా

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

### 84 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సీఎంఆర్ఎఫ్ ద్వారా అందజేసే లబ్ధిని లబ్ధిదారులకు ఖర్చులోని 50% చెల్లించాలని అసెంబ్లీలో డిమాండ్ చేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ పరిధిలోని 84 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నీది ధ్వరా 84మందికి రూ.25,65,000ల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఎక్కువ మొత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అర్బన్ నియోజకవర్గనికి వచ్చాయన్నారు. ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్పై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని, లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సీఎంఆర్ఎఫ్ అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేలా డిమాండ్ చేస్తానని తెలియజేసారు. గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గసిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-11-2024)MAA_times of varha main (13-2).qxd 11/21/2024 6:01 AM Page 7



# సమగ్ర కుల గణన చైతన్య సదస్సును విజయవంతం చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్**

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమగ్ర కుల గణన చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర కులగణన చైతన్య యాత్రలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ నెల 21న గురువారం నిజామాబాద్ వస్తున్నారని సుధాకర్ తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు కులగణన చైతన్య సదస్సు అన్ని కులాల నాయకులతో నిజామాబాద్ నగరంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ సదస్సు నిర్వహించనున్నారు. సదస్సులో అన్ని బీసీ కుల సంఘాలు నాయకులు పాల్గొనాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సమావేశం అనంతరం కులగణన తీరు తెన్నులను పరిశీలించడానికి ఒక గ్రామాన్ని సందర్శించి ప్రజలను, ఎన్యుమీటరేటర్ లను కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతారని తెలిపారు. ఈ సమావేశంలో నరాల సుధాకర్ తో పాటు బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, పోల్కం గంగాకిషన్, కరిపే రవిందర్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత గంగాధర్, సంతోష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బాసర గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకొని చనిపోయిన తండ్రి వేణు, కూతురు అపర్ణల కుటుంబాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పరామర్శించారు. నిజామాబాదు నగరంలో న్యాల్కల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న బాధితురాలు అనురాధ కుటుంబాన్ని కలిసి వారికి మనోధైర్యం చెప్పి అండగా ఉంటాం అని, భవిష్యత్ లోకూడా విధాలా ఆదుకుంటాం అని అన్నారు. ధన్ పాల్ లక్ష్మీ బాయ్ విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ధ్వరా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. వడ్డీ వ్యాపారుల వేధింపుల వలన బాధితులు కుటుంబాలను చిన్న భిన్నం చేసుకోవద్దని ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ వారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, 7వ కార్పొరేటర్ సుక్క మధు, బీజేపీ నాయకులు ప్రభాకర్, మల్లేష్ ఆనంద్, భాస్కర్, కొండా రఘు, ప్రతాప్, శ్రీనివాస్, అర్వపల్లి బాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ విద్యాశాఖ స్థలం కోసం శాసన సభ్యునికి వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా న్యాయవ్యవస్థ కార్యాలయాల అవసరాలరీత్య ఓల్డ్ విద్యాశాఖ ఖాళీ స్థలాన్ని కేటాయించాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు రేకులపల్లి భూపతి రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు ఎమ్. సుదర్శన్ రెడ్డి, ఆశా నారాయణ, జి. పి.ఎస్ ప్రభాకర్ రెడ్డి, శ్యామ్ బాబు లతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాకోర్టు ప్రాంగణంలో కోర్టుల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిందని జగన్ వివరించారు. మోటారు వాహనాల పార్కింగ్ కు ప్రస్తుత జిల్లాకోర్టు ఆవరణ సరిపోక కోర్టు బయట మోటారు వాహనాలను నిలపడం మూలంగా అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తున్నదని తెలిపారు. జిల్లాకోర్టుకు అవరణకు ఆనుకుని ఉన్న ఓల్డ్ ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ ఖాళీ స్థలం జిల్లా న్యాయవ్యవస్థ అవసరాలకు అనువుగా ఉంటుందని ఆయన అన్నారు. సదరు రెండు ఎకరాల స్థలాన్ని న్యాయవ్యవస్థ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే విధంగా సహకరించాలని జగన్ విన్నవించారు. వినతిపత్రాన్ని చదివిన శాసన సభ్యులు భూపతి రెడ్డి న్యాయార్థులు, న్యాయవాదులు, న్యాయమూర్తులు, న్యాయశాఖ సిబ్బంది విశాల ప్రయోజనాలు ఇమిడి ఉన్నందున తాను సంపూర్ణంగా సహకరిస్తానని తెలిపారు..

# దాడి వెనుక హస్తమున్నవారందరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదు

- మేయర్ కుటుంబానికే రక్షణ కరువైతే ప్రజల పరిస్థితి ఏంటి..?
- రాజకీయాలకు ఇతర వేదికలున్నాయి, వ్యక్తిగత దాడులు చేయడం తగదు
- వివాదాలు ఏవైనా చట్టపరంగా పరిష్కరించుకోవాలి
- హత్యాయత్నాలు, దాడులు నిజామాబాదులోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా ఉండకూడదు
- వ్యక్తిగత దాడులు చేయడం మన సంస్కృతి కాదు
- ఈ సంస్కృతిని అణిచివేయాలి కానీ ప్రోత్సహించవద్దు
- ప్రభుత్వాన్ని, పోలీసులను కోరిన నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగర మేయర్ భర్త దండు శేఖర్ పై నిన్న జరిగిన దాడి క్షమించరాని నేరమని, నేరస్తుడితో పాటు ఈ దాడి వేనుకాల ఎవరి హస్తమున్న వారందరిని బి ఆర్ ఎస్ పార్టీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల అన్నారు. నిజామాబాద్ నగరం లోని నాగారం ప్రాంతంలో సోమవారం సాయంత్రం నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ భర్త దండు శేఖర్ పై హత్యయత్నం జరిగిన విషయాన్ని తెలుసుకుని గణేష్ బిగాల హాస్పిటల్ కి వచ్చి పరామర్శిం చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో మొదటి మహిళ అయిన దండు నీతూ కిరణ్ భర్త దండు శేఖర్ పై జరిగిన హత్యాయత్నన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. పది సంవత్సరాల పాలనలో తెలంగాణ చాలా అభివృద్ధి జరిగిందని, అభివృద్ధి గురించి మాట్లాడుతారు కానీ గమనించాల్సిన విషయం ఏంటంటే తెలంగాణ రాష్ట్రంలో అయినా నిజామాబాద్ పట్టణంలో అయినా అభివృద్ధితోపాటు శాంతిభద్రతల విషయంలో మేము, మా పార్టీ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నామో మీరు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. మరి మొదటి మహిళా అయిన మేయర్ కుటుంబానికి రక్షణ లేకపోతే ఇక పట్టణంలో గాని రాష్ట్రంలో గాని అసలు రక్షణ ఉందా..? అని మేము ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. దండు శేఖర్ ఆయన డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ కోసం వెళితే అక్కడకు ఒక వ్యక్తి వచ్చి దారుణంగా పట్టపగలే ఆయనపై దాడి చేయడం ఈ వ్యవస్థలో ఇలాంటివి తగునా..? ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించింది ఈ దాడులు చేయడానికి కోసమేనా..? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేయర్ కుటుంబం పై దాడి చేస్తే ప్రజలందరూ భయ భ్రాంతులవుతారు అనే దురాలోచనతో చేసిన ఈ నీచమైన పని గడిచిన 10 సంవత్సరాలలో ప్రజలు మా పార్టీకి పట్టం కడితే నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధితోపాటు శాంతి భద్రతలతో మేము నడిపించిన విషయం కూడా ప్రజలకు తెలుసన్నారు. ఈ దాడి విషయాన్నైతే తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. మేయర్ ఒంటరి కాదు.. ఎవరైనా మా పార్టీ కార్యకర్తలపై దాడి జరిగితే మా పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. అది కేసీఆర్, కేటీఆర్ తో పాటు యావత్ పార్టీ వారికి అన్నివిధాల అండగా ఉంటుందని తెలియజేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి విషయంలో ఈ ప్రభుత్వాన్ని నడిపించండి అని చెబితే, భౌతిక దాడి, అటెంప్ట్ టూ మర్డర్, మర్డర్లు, రైతుల మీద దాడులు చేయడం ఇవన్నీ ఈ ప్రభుత్వం చేస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజలను పట్టించుకునే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రస్తుత ఈ పరిస్థితి మాత్రం చాలా ఘోరమైన పరిస్థితి అని, చావు బ్రతుకుల మధ్య హాస్పిటల్లో ఐసీయూలో ఉన్న మేయర్ భర్త దండు శేఖర్ విషయం చాలా బాధాకరమన్నారు. అయితే ఈ ఘటన జరిగిన రోజు మధ్యాహ్నం ఆయన నాకు ఒక విషయం చెప్పారని, అన్నా మనం అధికారంలో ఉన్నప్పుడు వేరు, మరి ఇప్పుడు పరిస్థితులు వేరు, ఇప్పుడు దారుణంగా పరిస్థితులు మారినాం ఋ అనే విషయం కూడా మేయర్ తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. అప్పటివరకు మేము కలిసే వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నామని, ఆ తర్వాత మధ్యాహ్నం బయలుదేరి హైదరాబాద్ వెళ్లానని, వెళ్లిన కొద్దిసేపటికే ఈ విషయం తెలవడంతో వెంటనే హుటాహుటిగా తిరుగు ప్రయాణం చేసి నిజామాబాద్ కు చేరుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శేఖర్ ను పరామర్శించేందుకు వచ్చానన్నారు. దయచేసి ప్రభుత్వాన్ని, పోలీస్ వ్యవస్థను కోరేది ఒక్కటే.. ఇక్కడ రాజకీయాలు వద్దు.. రాజకీయాలు చేసుకోవడానికి చాలా విషయాలు ఉన్నాయి. దానికి మేము కూడా సిద్ధంగానే ఉన్నాము. ప్రజల కోసం మనం ఏ%శీ% వెలగబెట్టామో దాని గురించి మాట్లాడుకుందాం కానీ మేము మర్డర్లు చేస్తాం, మేము అటెంప్ట్ మర్డర్లు చేస్తాం, మేము నిజామాబాదు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తాం, అంటూ ఉంటే ఇక్కడ చట్టం ఎవరికి చుట్టం కాదు.. కాకూడదు అన్నారు. కచ్చితంగా ఈ దాడి వెనుక ఎవరి హస్తమున్నా వాళ్లందరినీ శిక్షించాల్సిందేనని పోలీసులను కోరుతున్నామన్నారు. అంతే కాకుండా కచ్చితంగా మేము ధర్నాలకు పిలుపునిస్తాం అన్నారు. అవసరమైతే మేము కోర్టుకైనా వెళ్తామన్నారు. పార్టీ పరంగా వారికి అండగా ఉంటామని, మరోసారి ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్య విషయాన్ని తెలుపుతూ భూ వివాదాలు ఏమైనా ఉంటే చట్టపరంగా వివాదాలు పరిష్కరించుకోవాలి కానీ ఒకరినొకరు చంపుకుంటామా..? చంపుకోము కదా..? దీనిని ప్రోత్సహించవద్దని, అది ఏ పార్టీ నైతేనేమీ ఈరోజు అధికారం ఒకరిది..? రేపు మరొకరిది..? అధికారం శాశ్వతం కాదు..? అధికారం మన చేతిలో ఉంది కదా అని దాడులు చేస్తే శాంతి భద్రతలు ఉండవన్నారు. కాబట్టి దయచేసి అన్ని పార్టీలకు పిలుపునిస్తున్నాను అన్నారు. ఈ సంస్కృతి మన నిజామాబాదులో ఉండకూడదని, ఇది మంచిది కాదని, నిజామాబాద్ లో మాత్రమే కాదు యావత్ తెలంగాణలో ఉండకూడదని, ఇది మంచి సంస్కృతి కాదన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

**జిల్లా జడ్జి సునీత కుంచాల**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల పిలుపునిచ్చారు. మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో గల జిల్లా న్యాయ సేవ సాధికారత సంస్థ సమావేశ మందిరంలో బాలల హక్కుల వారో త్సవాలు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి కుంచాల సునీత మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరూ కలిసికట్టుగా పాటుపడాలని అన్నారు. పిల్లలు అన్ని హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని బాల్యం అంటే వారి శారీరక, మానసిక అపరి పక్వత సమయంలో పిల్లలకు రక్షణ సంరక్షణ, చట్టపరమైన రక్షణ చాలా అవసరం బాలల హక్కుల్లో భాగంగా జీవించే హక్కు, గుర్తింపు, అభివృద్ధి, విద్య, వినోదం అన్ని రంగాలలో వారికి తోడ్పాటు అందించాలని కోరారు. పిల్లలను అక్రమ రవాణా, హింస, బాల కార్మికులుగా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. బాలలపై వేధింపులను అరికట్టడానికి రక్షణ కవచంగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ సభ్యులు సుదం లక్ష్మి మాట్లాడుతూ అమ్మాయిలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం తరఫున అందించే ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని, లైంగిక వేధింపులు గురి కాకుండా చూడాలని కోరారు. క్రీడలు చదువు సాంకేతిక రంగాలలో అమ్మాయిలు ముందంజలో ఉన్నారని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి షేక్ రసూల్ బి మాట్లాడుతూ జిల్లాల్లో ఆరు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ఉన్నాయని, ఇందులోనీ పిల్లలను వారం రోజులపాటు ఆట పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మత్తు పదార్థాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మానవతా సదన్, బాలసదనం పిల్లల సాంస్కృత కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సాధికారిక సంస్థ కార్యదర్శి పద్మావతి, డీసీపీ బసవ రెడ్డి, డిసిపిఓ చైతన్య కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రాజేందర్, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, సాధన ఎన్జీవో కోఆర్డినేటర్ మధు, డిసిపియు చైల్డ్ లైన్ సిబ్బంది, గుమ్మడి ఫౌండేషన్ సదానంద రెడ్డి, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్లను పెంచాలని చేస్తున్న నిరాహార దీక్షకు పిడిఎస్‌యు మద్దతు

**ఉద్యోగ అవకాశాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వికలాంగులకు పెన్షన్ నెలకు రూ.4000 నుంచి రూ.6000వేలకు పెంచాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మూడవ రోజు చేస్తున్న నిరాహార దీక్షకు పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ వికలాంగులు రాష్ట్రంలో లక్షలాదిమంది ఉన్నారని, వారిని ఆదుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని, ఎన్నికల్లో హామీ మేరకు 6000 పెన్షన్ నెలకి ఇవ్వాలని, ఉద్యోగ అవకాశాలలో ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత వికలాంగులకు ఇవ్వాలని, వికలాంగుల బ్యాక్ లగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు ప్రిన్స్, కళ్యాణ్, సాయి విహెచ్పి నాయకులు బీరప్ప, చిట్టి కృష్ణవేణి, షేక్ సలీం, సాయిలు, రాథోడ్ తిర్మల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీడీ పరిశ్రమపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలి

**రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఓమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీడీ పరిశ్రమపై విధిస్తున్న జీఎస్టీని ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వై. ఓమయ్య అన్నారు ఏఐటీయూసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వై. ఓమయ్య మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన రాజస్థాన్ రాష్ట్రంలో జిఎస్టి సంబంధించిన 55వ సమావేశం జరుగుతున్నందున సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో పాటు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటున్నందున కోట్లాదిమంది కార్మికులు ఆధారపడిన, చేతి వృత్తి పరిశ్రమ అయిన బీడీ ఇండస్ట్రీ పైన కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదా ఐదు శాతానికి మించి విధించరాదని ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్పొరేట్ కంపెనీల ఆధ్వర్యంలో నడుస్తున్న సిగరెట్ మరియు గుట్కా లపై జిఎస్టి ని విధించాలని, కార్మికుల శ్రమపై ఆధారపడి నడుస్తున్న బీడీ పరిశ్రమపై మాత్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఏఐటిసి జిల్లా అధ్యక్షులు పి. నర్సింగరావు, ఉపాధ్యక్షులు టి. చక్రపాణి, నాయకులు మల్లేష్, శ్రీనివాస్, రాములు, కొమురయ్య, సలీం తదితరులు పాల్గొన్నారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
21-11-2024



## సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఏవో సిద్ధిరామేశ్వర్..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రభుత్వం ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో కూరగాయాల పంటల సాగుకోసం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి మండల ఏవో సిద్ధిరమేశ్వర్ కోరారు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో కూరగాయల తోటల సాగుకు ఉద్యాన వన శాఖ అందిస్తున్న సబ్సిడీని వివరాలను వెల్లడించారు.వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సబ్సిడీపై కూరగాయల విత్తనాలు,పండల్స్, స్ప్రింకర్లు, డ్రిప్పు, మల్చింగ్, టమాట, బెండ, బీరకాయ, సొరకాయ, చిక్కుడుకాయ సాగుకు పండల్స్ , అన్నిరకాల విత్తనాలు పంపిణీ చేసేందుకు ఉద్యానవన శాఖ సబ్సిడీ పథకాలను ప్రవేశపెట్టిందని దీనికి గాను కూరగాయలు పండించే రైతులు తమ పేర్లను స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారుల వద్ద నేటిలోగా నమోదు చేసుకోని లబ్ది పొందాలని సూచించారు.రైతులకు సందేహాలు,సమస్యలేమైనా ఉంటే మండల ఏవోలని గానీ జిల్లా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు జన్మదిన వేడుకలు..

**శుభాకాంక్షలు తెలియజేసిన ఇంచార్జ్ బండి రమేష్, తూము వినయ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాంగ్రెస్ నాయకుడు బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు జన్మదిన వేడుకలు, మూసాపేట్ లో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వేణును ఆశీర్వదించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎదకురాని పశువులకు ఉచిత గర్భకోశ వ్యాదినివారణ చికిత్సలు



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

ఎదకురాని పశువులకు ఉచితగర్భకోశ వ్యాదినివారణ చికిత్సలు, జిల్లాపశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యములో, మాక్లూర్ మండలం, ముల్లంగిలో మండల పశువైద్య డాక్టర్ ఉమామ సాహెర్ నిర్వహించారు.ఈ సందర్భంగా 20 ఎదకురాని పశువులకు పగర్భకోశ నివారణ చికిత్సలు, చేరారు.6 ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భ దారణ, 22 దూడలకు ఉచిత నట్టల నివారణ మందులు, 26 పశువులకు సాదారణంచికిత్సలు అందించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు వర్ధక శాఖ అధికారి డాక్టర్జ గన్నాథచారి,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గంగాధరయ్య తనికి చేశారు. పాడి రైతులకు పాడి పెంపకంలో మెళుకువలు వివరించి, పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యడాక్టర్ సందీప్ పశువులలు చికిత్సఅందించారు. ఈ కార్యక్రమం లో వీరితోపాటు మండల పశు వైద్య సిబ్బంది, పాడి కలిగిన రైతులు పాల్గొన్నారు.

## సీసీఐ ద్వారా మద్దతు ధరకే పత్తి కొనుగోలు

**కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



సిపిఐ ద్వారా మద్దతు ధరకే పత్తి కొనుగోలు చేయడం జరుగుతు ందని, క్వింటాల్ పత్తికి 7400 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తు న్నందున రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలోని చెన్నూరు పట్టణం చెన్నూరు కాటన్ కంపెనీలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా నిర్వహించే పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ, రైతులు పత్తి కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువగా ఉండి, చెత్తాచెదారం లేని, నాణ్యత గల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి, మోసపోవద్దన్నారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చర్యలు తీసుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సిసిఐ ఇంకా ఎక్కువ పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఎకరానికి కేవలం 12 క్వింటాలు మాత్రమే తీసుకుంటుందని, దీనిని 16 క్వింటాలకు పెంచాలని రైతులు కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఏమి సాధించారని విజయోత్సవ సభలు..?

**ప్రజలను మభ్యపెట్టి గెలిచి ప్రజలను మోసం చేశారు..**

**దమ్ముంటే ఎమ్మెల్యే గాంధీ రాజీనామా చేసి గెలవాలి..**

**పేదల పాలిట శాపం గా మారిన కాంగ్రెస్ పాలన**

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వేములవాడలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జరుపుతున్నటు వంటి విజయోత్సవ సభను ఉద్దేశించి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరములు పాలించి కేసీఆర్ ఏం చేయలేరు నేను ముఖ్యమంత్రి పది నెలలు కాలేదు నన్ను దింపేయాలని కుట్ర చేస్తున్నారని నేను వచ్చిన పది నెలల్లోనే చాలా చేశాను 50,000 ఉద్యోగాలు ఇచ్చాను, రైతులకు 18,000 కోట్లు 23 లక్షల కుటుంబాలకి రుణమాఫీ చేశాను అలాగే కొడంగల్ లో భూమి సేకరిస్తుంటే కేటీఆర్ , హరీష్ రావు అడ్డుపడుతున్నారని కలెక్టర్ ని ఆర్డీవో ని అధికారులను కొట్టించారని కలెక్టర్ ఏమో మా మీద దాడి చేయలేదు అని చెపుతుంటే మరి మీకు ఏ అధికారి ఫిర్యాదు చేశారు రైతులను ఎందుకు అరెస్టు చేయించారు చెప్పాల్సిన బాధ్యత మీ మీద ఉంది అని ఒక వైపు బాధితులు మాకు ఉన్న భూమిని మీకు ఇస్తే మాకు ఇబ్బంది అవుతుంది మా భూమి ఇవ్వలేము అని చెప్పి చెబుతూ ఉంటే వాళ్ల మీద కేసులు పెట్టి జైలుకు పంపించడం జరిగింది నిజంగా మీ నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని గెలిపించి ముఖ్యమంత్రిని చేసినారని అంటున్నారో మరి ఆ ప్రజలను మీరు ఒప్పించి భూమి తీసుకొని మంచి చేయాలని ఉద్దేశం ఉంటే వాళ్లని అరెస్టు చేసి జైలుకు ఎందుకు పంపించారు మీరు ప్రసంగించిన సమయంలో 10 శాతం కూడా మీరు చెప్పిన హామీలు మీరు చేసిన పనుల గురించి వివరించకపోగా మిగిలిన 90 శాతం కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ గురించి మాట్లాడడం సరిపోయింది కానీ మీరు ప్రజలకు చేసింది ఏం లేదని కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ కూడా మీరు దిగిపోవాలని కోరుకోవడం లేదని మీరు ఐదు సంవత్సరాలు ప్రభుత్వం నడిపించి ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు 420హామీలను నెరవేర్చాలని మీరు ఏదైతే కెసిఆర్ గారు10 సంవత్సరాలలో చేయని పని 10 నెలలు చేసినారని మీరు అంటున్నారు దానికి రెఫరెండమే అనుకొని మీరు గెలిచిన 65 అసెంబ్లీ స్థానంలో కానీ మీరు జాయిన్ చేసుకొని జాయిన్ చేసుకున్నామని చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్న పది నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం కానీ మీరు పీఏసీ చైర్మన్ ఇచ్చిన శేర్లింగంపల్లి అసెంబ్లీ నియో జకవర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ని రాజీనామా చేసి పోటీ చేసి గెలిపిస్తే ప్రజలు ఆమోదించినట్టుగా ఉంటుంది కానీ మీకు వాక్చాతుర్యం ఉందని 2023 లో జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో ప్రజలను మభ్యపెట్టి గెలిచి ప్రజలను మోసం చేశారన్నారు.

# మేయర్ భర్త శేఖర్ దాడికి కాంగ్రెస్‌కి ఎటువంటి సంబంధం లేదు

**కేవలం భూ వివాదాలకు సంబంధించిన సంఘటన**

**దాడి చేసిన రసూల్ తో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు**

**విలేకరుల సమావేశంలో స్పష్టం చేసిన నూడ చైర్మన్ కేశ వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ భర్త పై జరిగిన దాడితో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం నుడా చైర్మన్ స్పష్టం చేశారు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు ఇటీవల మేయర్ భర్త శేఖర్ పై జరిగిన సంఘటనకు సంబంధించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో జరిగిన మేయర్ భర్త శేఖర్ కు జరిగిన సంఘటనకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని, అది కేవలం భూ వివాదాలతో జరిగిన సంఘటన అని ఆయన వివరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన భూములను మేయర్ భర్త శేఖర్ కబ్జా చేశాడనే ఉద్రేకంలో రసూల్ అనే వ్యక్తి మేయర్ భర్త పై దాడికి పూనుకున్నాడని, నిజానికి రసూల్ కు కాంగ్రెస్ పార్టీకి అసలు సంబంధమే లేదని, వాస్తవానికి రసూల్ అనే వ్యక్తి శేఖర్ అనుచరుడని, కేవలం భూ వివాదం విషయంలో కోపంతో శేఖర్ పై దాడి చేశారని, ప్రజాప్రతినిధులు గాని స్థానిక ఎమ్మెల్యే



గాని మాట్లాడే ముందు ఒక్కసారి విషయాలను గమనించాలని, కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం వారికి తగదని అన్నారు. వాస్తవాలు ఏంటో తెలుసుకొని మాట్లాడాలని కేశ వేణు సూచించారు.

# అనాధలకు,అభాగ్యులకు అండగా ఉందాం..

- ●మానసిక రోగులకు పునర్జన్మ ఇవ్వడం అభినందనీయం
- ●మాతృదేవోభవ అనాధశ్రమ సేవలు ప్రశంసనీయం
- ●కంటెస్టేడ్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్
- ●ఆశ్రమ నిర్వాకులను శాలువాతో సత్కరించి అభినందించిన నీలం మధు

టైమ్స్ఆఫ్ వార్త-మహేశ్వరం:

అనాథలకు,అభాగ్యులకు,మానసిక రోగులకు అండగా నిలబడి సంపూర్ణ సహకారం అందిద్దామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల పరిధిలోని నాదర్ గుల్ గ్రామ పరిధిలో గట్టు గిరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతృదేవోభవ ఆనాథశ్రమంలో మానసిక రోగికి పునర్జన్మ ఇచ్చి ఆశ్రయం కల్పించే కార్యక్రమంలో నీలం మధు పాల్గొన్నారు. ముందుగా ఆశ్రమ ఆవరణలో ఉన్న శివుడుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.... మానసిక రుగ్మతలతో బాధపడుతున్న అభాగ్యులతో పాటు అనాథలకు అండగా నిలబడి చేరదీస్తున్న మాతృదేవోభవ అనాథశ్రమ సేవలను ఆయన కొనియాడారు. తన వంతుగా వారికి సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తానన్నారు. సామాజిక సేవలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ ఇలాంటి సంస్థలకు చేయుతనందించాలని పిలుపునిచ్చారు. ఆశ్రమంలో 135 మందికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



మల్కాపురం మల్లేష్, భరత్, శ్రీధర్, బాలు, ఆశ్రమం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీయూడబ్ల్యూజే(ఐజేయు) నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



స్థానిక చిన్న గుడూర్ మండలంలో అనంతగిరి నరసయ్య సుశీల,దంపతుల కుమారుడు మనోజ్ కుమార్ రాజకుమారి ల నిశ్చితార్థ వేడుకలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) నాయకులు గాడిపెల్లి శ్రీనివాస్, అనంతగిరి నాగన్న, మాచర్ల ఉపేందర్, మరియు చిన్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్ పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పల సంకీర్తన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామ వీధుల్లో అయ్యప్పల సంకీర్తన. బాణాసంచా కాలుస్తూ తిరిగినారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కట్ట వెంకటేశ్వర్లు (ఎరుకల) పరామర్శించిన మందకృష్ణ మాదిగ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం పొద్దుటూరు గ్రామవాసి ఎమ్మార్పీఎస్ లో క్రియాశీలకంగా పనిచేస్తున్న కట్ట వెంకటేశ్వర్లు( ఎరుకల) అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి వెంకటేశ్వర్లు కుటుంబ నికి ధైర్యం చెప్పిన మందకృష్ణ మాదిగ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ కుమార్ మాదిగ, మండల మాజీ అధ్యక్షులు గుండ్ల రాంబాబు మాదిగ , మండల అధ్యక్షులు చిర్ర ఉపేందర్ మాదిగ , పగిడిపల్లి రవీందర్ మాదిగ, రాజేశ్ మాదిగ బిజెపి మండల అధ్యక్షులు కొండ గోపి, యువమోర్చ సత్తెనపల్లి గోపి, కొమ్ము కృష్ణ( ఎరుకల )పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
21-11-2024


## సాయిరాం ట్రస్ట్ సేవలు అభినందనీయం

### ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిణి రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త–కొండాపూర్:



సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సాయిరాం ట్రస్ట్ సేవలు ఎంతో అభినందనీయం అని కొండాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ అనురాగిణి రెడ్డి అన్నారు. బుధవారం కొండాపూర్ ఏరియా ఆసుపత్రి మసీద్ బండ మాదాపూర్ సాయిరాం ట్రస్ట్ ఆధ్వర్యంలో అప్పుడే పుట్టిన చిన్నారులకు మసీద్ బండ సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిణి రెడ్డి చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చిన్నారులకు తన చేతుల మీదుగా బట్టలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, సాయిరాం ట్రస్ట్ నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ చంద్రకృష్ణ, ఈసీజీ టెక్నీషియన్ రజిని, స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు

### తీరలేక హస్తం అవస్థలు

### హిమాచల్ ఘటనే ఇందుకు తార్కాణం

### గ్యారంటీల పేరుతో హిమాచల్‌ప్రదేశ్‌ను దివాలా తీయించిన కాంగ్రెస్

### ప్రభుత్వం తెలంగాణలోఆరు గ్యారంటీల అమలుకు ఏం విక్రయిస్తారు?

### ఎక్స్ వేదికగా రాహుల్‌ను నిలదీసిన కెటిఆర్



హైదరాబాద్ : గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి రా ష్ట్రాన్ని దివాలా తీయించిన హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారుకు మరో భంగపాటు ఎదురైన సంగతి తెలిసిందే. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తుకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ భవనాన్ని వేలం వేసి బకాయిలు తీర్చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించిన విషయం విదితమే ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. చేతికందినన్ని అప్పులు చేయడం, ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రా వడం దారుణమన్నారు. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు..సాక్షాత్తూ హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని కేటీఆర్ పేర్కొన్నారు. గ్యారంటీలు అమలు చేయలేక గంజాయి కూడా అమ్ముకునే పరిస్థితి మొన్న! మీరు చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, ఢిల్లీలో మీ హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు నేడు తీర్పునిచ్చింది. ఎంత సిగ్గుచేటు? అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు నడపడానికి బదులుగా సర్కస్‌లను నడుపుతోందని విమర్శించారు. మరి తెలంగాణలో మీరు ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి మీరు ఏం విక్రయిస్తారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు.

## అదరగొట్టిన అమ్మాయిలు

### ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్

### ఫైనల్లో చైనాపై గెలుపు

**రాజ్‌గిర్(బీహార్):** భారత మహిళల హాకీ జట్టు ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని మరోసారి ముద్దాడింది. బిహార్ స్పోర్ట్స్ యూనివర్సిటీ స్టేడియంలో బుధవారం జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారతజట్టు బుధవారం జరిగిన హెూరాహెూరీ ఫైనల్లో చైనాను 1–0తో ఓడించి వరుసగా రెండోసారి టైటిల్‌ను కైవసం చేసుకుంది. భారత్ తరఫున ఏకైక గోల్‌ను మూడో క్వార్టర్‌లో దీపిక కుమారి చేసింది. 31వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను దీపిక గోల్ చేసి జట్టుకు ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత ఇరుజట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. భారత్‌కు చైనా గట్టి పోటీ ఇచ్చింది. దాంతో తొలి రెండు క్వార్ట్‌ర్లలో ఇరుజట్లు గోల్స్ చేయలేకపోయాయి. అయితే, మూడో క్వార్టర్స్‌లో దీపికా గోల్ చేసి భారత్‌ను ఆధిత్యంలో వెళ్లేలా చేసింది. ఈ టోర్నీలో దీపికకు ఇది 11వ గోల కావడం విశేషం. గతేడాది రాంచీలో 2016లో సింగపూర్‌లో ఈ టైటిల్‌ను గెలుచుకున్న భారత జట్టు అద్భుతంగా సమన్వయం చేస్తూ చైనాను నిలువరించింది. తొలి అర్ధభాగంలో ఎలాంటి గోల్ చేయకపోయినా.. ద్వితీయార్థం తొలి నిమిషంలో దీపికా పెనాల్టీ కార్నర్‌లో గోల్ చేసి అభిమానుల్లో జోష్ నింపింది. మూడో క్వార్టర్‌లోనే భారత్‌కు ఆధిక్యాన్ని రెట్టింపు చేసే సువర్ణావకాశం లభించింది. అయితే 42వ నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్‌లో దీపిక కొట్టిన షాట్‌ను చైనా గోల్‌కీపర్ కుడివైపు డైవ్ చేసి కాపాడింది. మూడో క్వార్టర్‌లో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించినా.. గోల్‌గా మలచలేకపోయారు. అయితే, మ్యాచ్ చివరలో మరోసారి భారత క్రీడాకారులు తడబడ్డారు. జపాన్‌తో జరిగిన సెమీఫైనల్స్‌లో 16 పెనాల్టీ కార్నర్‌లో ఒక్క దాన్ని కూడా గోల్స్‌గా మలచలేకపోయిన విషయం తెలిసిందే. ఫైనల్‌లో మొదటి 30 నిమిషాల్లోనూ నాలుగు పెనాల్టీ కార్నర్ వృథా అయ్యాయి. పెనాల్టీ కార్నర్‌లో గోల్ సాధించడం భారత్‌కు బలహీనంగా మారింది. ఈ టైటిల్‌ను భారత్ చేజిక్కించుకోవడం ఇది మూడోసారి. దక్షిణ కొరియా జట్టు కూడా గతంలో మూడుసార్లు విజేతగా నిలిచింది. మూడోస్థానం కోసం మలేషియాతో జరిగిన పోరులో జపాన్ జట్టు 4–1 గోల్స్‌తో గెలిచింది. టైటిల్ విజేతగా నిలిచిన భారతజట్టు ఆటగాళ్లకు బీహార్ ప్రభుత్వం నగదు పురస్కారాన్ని ప్రకటించింది. ఒక్కో ప్లేయర్‌కు రూ.3లక్షలు నగదు, సహాయ, ఇతర సిబ్బందికి రూ.1.50లక్షలు చొప్పున అందజేయనున్నట్లు హాకీ ఇండియా(హెచ్ఐ)కు ఓ ప్రకటనలో తెలిపింది.

# కాలుష్య కోరల్లో 'మూసీ'

(మొదటి పేజీ తరువాయి)..



అంతేగాక సెంట్రల్ టాస్క్ ఫోర్స్ అధికారుల తో పాటు ఫారెస్ట్, మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి కాలుష్యం ఏదేచ్ఛగా విద్యుల్లడమే వాటి వ్యర్థాలను మూసి పారివాక ప్రాంతంలో వెళ్లడంపై క్రిమినల్ చర్యలు తోపాటు శాఖపరమైన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని పర్యావరణ ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఇన్వైర్మెంట్ పబ్లిక్ హియరింగ్ ఆర్గనైజర్, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజర్ జి జనార్దన్ రెడ్డి ఆవేదన వ్యక్తపరిస్తున్నారు. సంబంధిత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు దశాబ్దాల తరబడి చర్యలు తీసుకుపోవడంతో మూసి పారివాహక ప్రాంతాలలో 50 మీటర్ల మేర భూగర్భ జలాలు కలుషితం కావడంతో రైతులు, ప్రజలు శ్వాసకోశ వ్యాధి తోబాటు ఊపిరితిత్తుల, కంటి వ్యాధులు క్యాన్సర్ వ్యాధులు అంగువైకల్యం ఏర్పడి 30 సంవత్సరాలకే 70 సంవత్సరాలు మాదిరిగా కోరకపోతున్నారని, పండించిన పంటలు ప్రజలు తినలేక పోతున్నారని, ధరణి వెతిపై జీవిస్తున్న కార్మికుల సైతం విపరీతంగా నష్టపోతున్నారని, కల్లుగీత పరిశ్రమల కార్మికులు తీవ్రంగా నష్టఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మూసిని సుందరీకరణ, పునరుజ్జీవనదిగా మార్చి ప్రజల మానప్రాణాలతో పాటు, జంతు సంపదను రక్షించాలని జీవ భవిద్యానికి భవిష్యత్తులో ప్రమాదం జరగకుండా చేపడతామని చెప్తున్నప్పటికీ, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను గతంలో విఫలమయ్యాయని క్లైమేట్ ఫ్రంట్ జాతీయ వ్యవస్థాపకులు అన్మోల్ అభిప్రాయపడుతున్నారు. సాజసిద్ధమైన మూసి జీవనదిని కాపాడుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని, మూసిలో కలుస్తున్న ఫార్మా, కెమికల్ కంపెనీల వ్యర్థాలతోపాటు భాగ్యనగర మూసి పారివాక ప్రాంతంలో కలిగివున్న లక్షలాది ప్రజలు విసర్జించే మానవ వ్యక్తులను ఎలా తరలిస్తారో వేచి చూడాల్సిందే.పోతున్నారని గూడూరు జనార్దన్ రెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. అంతేగాక హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న షిమారు 12వేల ఫార్మా కంపెనీలు, మరియు వేలాది కెమికల్ కంపెనీల ద్వారా మూసి వాగులో కలుపుతున్న వారిని గుర్తించి కఠినమర్ చర్యలు చేపట్టాలని జనార్దన్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

## కుట్రలు చేస్తే ఊచలు లెక్కబెట్టిస్తాం

(మొదటి పేజీ తరువాయి)..

ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబాలకు రూ.5 లక్షలు ఇస్తున్నామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేసీఆర్ చేయలేని పనులన్నింటినీ చేస్తున్నామని రేవంత్ చెప్పారు. కేసీఆర్ ఫామ్‌హౌసలో పడుకుంటే.. కొడుకు, అల్లుడు తమ కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని మండిపడ్డారు. 25 రోజుల్లో 23 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ఇందుకు ఒక పెద్దమనిషిగా తమను అభినందించాల్సింది పోయి.. చిల్లర మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. "ఈ పదేళ్లలో నువ్వేమి చేశావో ఒక రోజంతా చర్చ చేద్దాం.. లెక్కలేందో తేలుద్దాం.. అసెంబ్లీకి రా సామీ. నువ్వు దిగిపో.. దిగిపో అని నీ కొడుకు, అల్లుడు అంటున్నారు. మీ నొప్పికి స్థానిక సంస్థల ఎన్నికల్లో మందు పెట్టేందుకు మావాళ్లు సిద్ధంగా ఉన్నారు" అని రేవంత్ అన్నారు. తాము వచ్చాక 50 వేల ఉద్యోగాలు కల్పించామని, వాళ్లందరినీఎల్‌బీ స్టేడియంకు పిలిపిస్తానని, వచ్చి లెక్కపెట్టుకోవాలని కేసీఆర్‌కు సవాల్ చేశారు. ఒక్క తల తగ్గినా తాను క్షమాపణ చెబుతానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఒక్క చుక్క నీళ్లు రాకున్నా.. రైతులు ఈ సీజన్‌లో 66 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసి 1.53 కోట్ల టన్నుల దిగుబడులు సాధించారని తెలిపారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.1.83 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని, కానీ.. ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.



# మహారాష్ట్ర, జారండ్‌ల్లో మళ్లీ ఎన్‌డీఏకే పగ్గాలు



### యూపీ ఉప ఎన్నికల్లోనూ బీజేపీకే మొగ్గు

### పలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు

న్యూఢిల్లీ : మహారాష్ట్ర, జారండ్‌ల్లో పోలింగ్ ముగియడంతో వెంటనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడ్డాయి. రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ నేతృత్వంలోని కూటములే అధికార పగ్గాలు చేపట్టే అవకాశం వుందని పలు ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి విజయం సాధిస్తుందని అంచనా వేయగా, జార□ండ్‌లో ఎన్‌డీఏకే తిరిగి అధికారమని ఈ సర్వేలు వెల్లడించాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిదే మహారాష్ట్రలో అధికారమని మరికొన్ని పోల్స్ పేర్కొన్నాయి. మహాయుతి కూటమికి పీపుల్స్ పల్స్, చాణక్య, మాట్రిజ్ సర్వేలు స్పష్టమైన మెజారిటీని కట్టబెట్టాయి. అదే సమయంలో లోక్‌సాహి మరాఠీ, దైనిక్ భాస్కర్ సంస్థలు మాత్రం ప్రతిపక్ష ఎంవీఏ కూటమికే మొగ్గు చూపాయి. 288సీట్లు గల మహారాష్ట్రలో మెజారిటీ రావాలంటే 145సీట్లు రావాలి. 81 సీట్లు గల జారండ్‌లో మెజారిటీకి 41సీట్లు అవసరం. 23న ఓట్ల లెక్కింపు జరగనుంది. జారండ్‌లో 81 సీట్లకు గానూ కాంగ్రెస్–జెఎంఎం కూటమికి 53సీట్లు వస్తాయని ఆక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏకు కేవలం 25సీట్లే వస్తాయని ఇతరులకు మూడు సీట్లు వస్తాయని పేర్కొంది. పలు వార్తా సంస్థలతో కలిసి మాట్రిజ్ ఎగ్జిట్ పోల్స్ నిర్వహించింది. మహారాష్ట్రలో బీజేపీకి 150 నుంచి 170 సీట్లు వస్తాయని జోస్యం చెప్పింది. 48శాతం ఓట్లు లభిస్తాయని పేర్కొంది. కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాలకు కేవలం 110 నుంచి 130 సీట్లు వస్తాయని పేర్కొంది. ఈ కూటమికి 42శాతమే ఓట్లు లభిస్తాయని తెలిపింది. పది శాతం ఓట్లతో ఇతరలకు 8 నుండి 10సీట్లు ఇచ్చింది. ఇక జారండ్‌లో ఎన్‌డీఏకు 42 నుంచి 47సీట్లు వస్తాయని మాట్రిజ్ ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. ఇండియా బ్లాక్‌కు కేవలం 25 నుంచి 30 సీట్లు మాత్రమే వస్తాయని పేర్కొంది. మహాయుతికి 175 నుంచి 195సీట్లు వస్తాయని పీపుల్స్ పల్స్ సర్వే అంచనా వేసింది. ఎంవీఏకు కేవలం 85 నుండి 112 సీట్లు వస్తాయని, ఇతరులకు 7–12 సీట్లు వస్తాయని చెప్పింది. జారండ్‌లో ఎన్‌డీఏకు 44–53 సీట్లు, ఇండియా బ్లాక్‌కు 25–37సీట్లు, ఇతరులకు 5–9సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఇండియా బ్లాక్‌కు 45శాతం ఓటు వాటా రాగా, ఎన్‌డీఏకు 37శాతం ఓటు వాటా లభిస్తుందని ఆక్సిస్ మై ఇండియా జోస్యం చెప్పింది.పి–ఎంఎఆర్‌క్యు అనే మరో సంస్థ మహారాష్ట్రలో ఎన్‌డీఏకు 137–157సీట్లు వస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో ఇండియా బ్లాక్‌కు చెందిన ఎంవిఎకు 126–146సీట్లు, ఇతరులకు 2–8సీట్లు వస్తాయని అంచనా వేసింది.ఎలక్టోరల్ ఎడ్జ్ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ఎంవీఏకు 150 స్థానాలు కట్టబెట్టింది. మహాయుతికి 121 సీట్లు, ఇతరులకు 20సీట్లు వస్తాయని పేర్కొంది. పోల్ డైరీ అంచనాల ప్రకారం మహారాష్ట్రలో ఎన్‌డీఏకు 122–186, ఎంవిఎకు 69–121, ఇతరులకు 12–29 సీట్లు వస్తాయి. చాణక్య స్ట్రాటజీస్ సర్వే ప్రకారం, మహాయుతికి 152–160, ఎంవీఏకు 130–138, ఇతరులకు 6–8 సీట్లు వస్తాయి.మహారాష్ట్రలో మహాయుతి, ఎంవిఎ మధ్య హెూరా హెూరీ పోరు వుంటుందని లోక్‌షాహి రుద్ర సర్వే పేర్కొంది. వరుసగా 128–142సీట్లు, 125–140 సీట్లు లభిస్తాయని పేర్కొంది. ఇతరులకు 18నుండి 23వరకు సీట్లు రావచ్చని అంచనా వేసింది.లోక్‌పాల్ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ప్రకారం 37–40శాతం ఓట్ల వాటాతో మహాయుతి 115–128 స్థానాలు గెలుస్తుందని అంచనా వేసింది.43 నుండి 46శాతం ఓట్ల వాటాతో 151 నుండి 162 మధ్య సీట్లు గెలిచి ఎంవిఎ విజయం సాధిస్తుందని పేర్కొంది. 16 నుంచి 19శాతం ఓట్ల వాటాతో ఇతరులు ఐదు నుంచి 14సీట్లు గెలుపొందుతారని అంచనా వేసింది.ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు నిర్వహించిన ఉప ఎన్నికల్లో బీజేపీ ఐదు నుంచి ఏడు స్థానాలు గెలుచుకుంటుందని కొన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ గ్లోబల్ స్టడీస్ (సీజీఎస్) నిర్వహించిన సర్వే మహారాష్ట్రలో మహాయుతి అలయన్స్‌కు, జార□ండ్‌లో ఎన్‌డీఏకు విజయం కట్టబెట్టింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066